ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
శుక్రవారం 24 మే 2024



ఛలో మాచర్ల.. హై అలర్ట్

- పోలీసుల కవాతు.. దుకాణాల మూత
- 144 సెక్షన్ కొనసాగింపు.. అదుపులో టీడీపీ నేతలు
- పరారీలో ఉన్న ఎమ్మెల్యే పిన్నెల్లి కోసం ఎనిమిది బృందాల గాలింపు
- పిన్నెల్లి లొంగిపోతారని ప్రచారం.. నరసరావుపేటలో పోలీసుల పహారా



మాచర్లలో నిర్మానుష్యంగా ఉన్న



బస్టాండ్ సెంటర్, నాగులేటి వంతెన



మాచర్లలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్లో ఉన్న టీడీపీ నేతలు



మాచర్లలో మూతపడ్డ దుకాణాలు



నరసరావుపేట కోర్టు వద్ద మోహరించిన పోలీసులు

నరసరావుపేట, మాచర్ల టౌన్, మాచర్ల రూరల్, రెంటచింతల, కారంపూడి, దాచేపల్లి, పిడుగురాళ్ల, నరసరావుపేట లీగల్, సత్తెనపల్లి, గుంటూరు, మే 23: వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుపై వస్తోన్న కథనాలు.. టీడీపీ ఛలో మాచర్ల నేపథ్యంలో గురువారం పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలింగ్ రోజు, మరుసటి రోజు మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ మూకల దాడిలో గాయపడిన టీడీపీ నేతల పరామర్శ కోసం గురువారం టీడీపీ ఛలో మాచర్లకు పిలుపిచ్చింది. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ టీడీపీ నేతలు మాచర్లకు రాకుండా నిర్బంధించారు. మాచర్లలో 144 సెక్షన్ కొనసాగించారు. పట్టణంలో పోలీసులు సీఐ బొప్పన బ్రహ్మయ్య, ట్రైనీ డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యాన కవాతు నిర్వహించారు. ఛలో మాచర్ల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దుకాణాలను మూసివేయించారు. రాయవరం జంక్షన్, కొత్తపల్లి జంక్షన్, రింగురోడ్డు, నెహ్రూనగర్, మున్సిపల్ కార్యాలయం వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రెంటచింతల మండల పరిధిలోని పలు గ్రామాలకు సీఆర్‌పీఎఫ్ బలగాలు రంగ ప్రవేశం చేశాయి. 11 గ్రామాలతో పాటు తుమృకోటకు శివారు గ్రామమైన కొత్తగంగరాజు పల్లెలో పర్యటించి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కారంపూడిలో 144 సెక్షన్ కొనసాగుతోంది. పోలీసులు ముందుజాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. దుకాణాలు మూతపడ్డాయి. దీంతో నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్, నాగులేటి వంతెన తదితర ప్రాంతాలు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. గురజాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు.

నోటీసులు.. నిర్బంధాలు

పల్నాడులో నెలకొన్న పరిస్థితుల రీత్యా ఎవరూ అటు వెళ్లడానికి వీల్లేదని పోలీసు అధికారులు బుధవారమే హెచ్చరికలు జారీ చేశారు. టీడీపీ నేతలు తలపెట్టిన ఛలో మాచర్ల కార్యక్రమాన్ని పోలీసులు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. టీడీపీ ముఖ్య గురువారం మాచర్ల తరలివెళ్తారనుకున్న టీడీపీ నేతలకు నోటీసులు అందజేశారు. అయినా ముందుజాగ్రత్తగా ఎక్కడికక్కడ నేతలను అదుపులోకి తీసుకు న్నారు. మరికొన్ని దగ్గర్ల హౌస్‌అరెస్టులు చేశారు. పోలింగ్ అనంతరం నుంచి గుంటూరులో గృహ నిర్బంధంలో ఉన్న మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటి వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశా రు. ఎన్నికల సందర్భంగా పల్నాడులో చలరేగిన ఘటనలపై టీడీపీ ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యులుగా ఉన్న మాజీ మంత్రి నక్కా ఆనం దబాబు ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. గుంటూరులోని ఆయన కు నోటీసులు అందజేశారు. దీనిపై ఆనందబాబు సీరియస్ అయ్యారు. పాల్వాయి గేటు బాధితుడు శేషగిరికి తోడుగా నిలిచిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావుపై కూడా పోలీసులు దృష్టి సారించారు. గురువారం ఉదయం ఆయన ఇంటి వద్ద పోలీసులు మో హరించి ఆయన ఎటూ వెళ్లకుండా నిర్బంధించారు. అయితే పోలీసుల కన్నుగప్పి ఆయన ఆనందబాబు ఇంటికి చేరుకున్నారు. ఆనందబాబును నిర్బంధించారన్న సమాచారంతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ వడ్లమూడి పూర్ణచం ద్రరావు, నేతలు యాగంటి దుర్గారావు, పాటిబండ్ల బలరాం కోటపాటి రాంబాబు ఆయనింటి వద్దకు చేరుకుని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మాచర్లలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొ మెర దుర్గారావు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి కొమెర శివ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు, మంజుల అంజి, కంభంపాటి దానంబాబులను పోలీసులు అదుపులోకి తీసుకుని పట్టణ పో లీస్ స్టేషన్‌కు తరలించారు. పిడుగురాళ్ల పట్టణ, రూరల్ పరిధిలో 25 మందికి పైగా నేతలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. దాచేప ల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి శ్రీనివాసరావు, టీడీపీ మం డల యూత్ అధ్యక్షుడు షేక్ నాయబ్ అబ్దుల్లా తదితరులను పోలీ సులు హౌస్ అరెస్టు చేశారు. గురజాలలో ఎనిమిది మందికి నోటీసులు, ఆరుగురిని హౌస్ అరెస్ట్‌చేసినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

ప్రజాస్వామ్యంపై పిన్నెల్లికి గౌరవం లేదు : జూలకంటి

చట్టం, ప్రజాస్వామ్యంపై మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గౌరవం లేదని జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. గంటలో మాచర్ల వస్తానన్న ఆయన.. ఇప్పుడెక్కడ దాక్కున్నారని ఎద్దేవా చేశారు. ఆయన పరారీ వెనక సజ్జల వంటి పెద్దల సహకారం ఉందని ఆరోపించారు. పోలీసులు కూడా ఆయన పరారీకి అన్నివిధాలా సహకరించారన్నారు. పాల్వాయి, కేపీగూడెం, మాచర్ల దాడులపై నామమాత్రపు సెక్షన్లతో కేసులేంటని ప్రశ్నించారు. కేపీగూడెంలో టీడీపీ ఏజెంట్లుగా కూర్చున్న గిరిజనుల్ని కొట్టారని తెలిపారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు తనను అడ్డుకున్నారని మండిపడ్డారు. అతి త్వరలోనే మాచర్ల వెళ్లి బాధితులను కలిసి న్యాయం చేస్తామన్నారు.

పోలీసులకు పిన్నెల్లి సవాల్

ఈవీఎం ధ్వంసం చేసి అరాచకం సృష్టించి పరారీలో ఉన్న మాచర్ల వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు పోలీసులకు సవాల్‌గా మారింది. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి ఏ 1 నిందితుడిగా ఉన్నారు. తెలంగాణలోని సంగారెడ్డి సమీపంలో పిన్నెల్లి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్నారు. ఎమ్మెల్యే కారును గుర్తించి గన్‌మాన్, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విదేశాలకు పారిపోకుండా ఇప్పటికే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారు. ఎస్పీ మల్లికాగార్గ్ నేతృత్వంలో ఏఎస్పీ, డీఎస్పీ, నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో ఎనిమిది బృందాలు పిన్నెల్లి కోసం గాలిస్తున్నాయి. పిన్నెల్లి నరసరావుపేట కోర్టులో లొంగిపోతారన్న ప్రచారం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. గురువారం రాత్రి వరకు పిన్నెల్లి ఆచూకీ పోలీసులకు లభించలేదు. ఈసీ ఆదేశాలతో పిన్నెల్లి కోసం గాలింపును ముమ్మరం చేశారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అతడిని పట్టుకునేందుకు పోలీసులు కూడా అదే స్థాయిలో వేటాడున్నారు. పోలీసు బృందాలు హైదరాబాద్, దాని చుట్టుపక్కల తెలంగాణ జిల్లాల్లో విస్తృతంగా గాలిస్తున్నాయి. పిన్నెల్లి నరసరావుపేట కోర్టులో లొంగిపోవచ్చన్న అనుమానంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పిన్నెల్లి లొంగిపోతారన్న అనుమానంతో పోలీసులు నరసరావుపేట కోర్టు ఆవరణలో భారీ సంఖ్యలో మోహరించారు. ప్రత్యేక భద్రతా చర్యలు కూడా తీసుకున్నారు.

నాడు భయం.. నేడు తెగింపు

పోలింగ్ రోజు పాలువాయిగేట్ 202 బూత్‌లోకి ప్రవేశించి ఎమ్మెల్యే పీఆర్కే ఈవీఎంను ధ్వంసం చేశారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఈవీఎంను ధ్వంసం చేశారని పీవో, ఏపీవో సహ జిల్లా పంచాయతీ అధికారి అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే తాము ఇబ్బంది పడతామనే భావంతో ఎన్నికల విధుల్లోని ఉద్యోగులు భయంతో పిన్నెల్లి దుశ్చర్యను దాచారు. ఆ తర్వాత ఈ నెల 21 సాయంత్రం ఈవీఎం ధ్వంసం వీడియో బయటకొచ్చింది. ఏకంగా ఎమ్మెల్యేనే ఈవీఎం ధ్వంసం చేయడంతో ఆ వీడియో వైరల్‌గా మారి కలకలం సృష్టించింది. తొలుత ఈ విషయాన్ని దాచి పెట్టిన అధికారుల్లో కొందరు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.. తమకు ఏమీ కాదనే తెగింపుతో వీడియోను లీక్ చేసి ఉంటారని సమాచారం. ఇదే అభిప్రాయాన్ని పలువురు ఓటర్లు, వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

వెలుగుచూస్తున్న అరాచకాలు.. అరెస్టులు

- నరసరావుపేటలో పోలీసుల సమక్షంలోనే దాడులు
- మాచర్లలో దాడులు.. హత్యాయత్నాలు

పోలింగ్ రోజు వైసీపీ అరాచకాలు తాజాగా వెలు గుచూ స్తోన్నాయి. రెండు రోజుల క్రితం పోలింగ్ బూత్‌లో ఈవీఎంను పగలకొట్టిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి దుశ్చర్య విషయం తెలిసిందే. తాజాగా నరసరావుపేటలో పోలింగ్ రోజు వైసీపీ మూకల హింసాకాండ వెలుగులోకి వచ్చింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలోనే టీడీపీ కార్యకర్తలు, నేతలపై వైసీపీ రౌడీలు దాడి చేసిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పట్టణంలోని పల్నాడు రోడ్డు మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ బూత్ వద్ద వైసీపీ మూకలు కర్రలు, రాడ్లతో టీడీపీ శ్రేణులపై దాడులకు తెగబడ్డాయి. టీడీపీ నేతలకు చెందిన కార్లను ధ్వంసం చేశారు. టీడీపీ అభ్యర్థిపై కూడా దాడికి యత్నించారు. ఆయన ఉన్న కారును కూడా ధ్వంసంచేశారు. దాడిలో టీడీపీ నేతలు గాయపడ్డారు. ఈ దాడుల వీడియో దృశ్యాలు సిట్ బృందానికి కూడా టీడీపీ నేతలు ఇచ్చారు.

వెలుగులోకి పిన్నెల్లి అకృత్యాలు..

ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకాలు కూడా ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. పాలువాయిగేటులోని 202 పోలింగ్ బూత్‌లోకి రామకృష్ణారెడ్డి దూరి ఈవీఎం ధ్వంసం చేసి అడ్డుకునేందుకు ప్రయత్నించిన టీడీపీ ఏజెంట్ శేషగిరిరావు తల పగలకొట్టి, ఓ మహిళను హెచ్చరించిన సంఘటన ఇటీవల వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పిన్నెల్లి అకృత్యాలు మరికొన్ని ఆయన సొంత మండలమైన వెల్దుర్తి పరిధిలోని కొత్తపుల్లారెడ్డిగూడెంలో జరిగిన సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.

పిన్నెల్లి ఆదేశాలతో కొత్తపుల్లారెడ్డిగూడెం 118, 119, 120 పోలింగ్ బూత్‌లలో, రాయవరం పోలింగ్ బూత్‌లపై వైసీపీ మూకలు దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు. ఆ బూత్‌ల్లో టీడీపీ ఏజెంట్లుగా ఉన్న కేతావత్ రేఖ్యానాయక్, హనుమంతునాయక్, బాణావత్ చిన మంత్రియానాయక్, మల్లునాయక్, మూఢావత్ అంజినాయక్, తులస్యానాయక్, సంతోష్‌నాయక్‌లపై అక్కడ వేసిన టెంట్లు పడేసి ఆ కర్రలతోనే దాడికి పాల్పడ్డారు. ఈ లోగా ఎమ్మెల్యే పీఆర్కే తన రౌడీ గ్యాంగ్‌తో అక్కడకు చేరుకుని టీడీపీ ఏజెంట్లను బలవంతంగా కార్లో ఎక్కిస్తుండగా రేఖ్యానాయక్ పారిపోగా మాజీ సర్పంచ్ కేతావత్ పాండు, జడ్పీటీసీ రూప్లీబాయి భర్త బాలు, వైసీపీ రౌడీ మూకలు వెంటపడి దాడి చేసి గాయపరిచారు. రేఖ్యానాయక్ మినహా మిగిలిన టీడీపీ ఏజెంట్లను పీఆర్కే తన వాహనంలో మాచర్ల పట్టణానికి తీసుకొచ్చి వదిలివేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రేఖ్యానాయక్‌ను బంధువులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. మాపైనే ఫిర్యాదు చేస్తారా.. అంటూ వైసీపీ గూండాలు టీడీపీ వర్గీయులపై బరిసెలతో మూకుమ్మడి దాడులు చేశారు. ఈ వీడియోలను టీడీపీ వర్గీయులు బయటపెట్టారు. పోలింగ్ రోజున మాచర్ల మండలం రాయవరం గ్రామంలో 51వ పోలింగ్ బూత్‌లో టీడీపీ ఏజెంట్లు గాలి చంద్రశేఖర్, జాజుల నాగేశ్వరరావు, గాజుల కొండలు ఏజెంట్లుగా కూర్చున్నారు. వైసీపీ రౌడీ మూకలు దొంతగాని జగపతి, ఎంపీటీసీ మట్టా శైలజ భర్త వెంకటేశ్వర్లు, అమరేష్ శ్రీనివాస్‌లు పోలింగ్ బూతుల్లో దూరి తలుపులు వేసి మరీ బెదిరించి, దౌర్జన్యానికి దిగారు. స్పందించిన పోలీసులపై కూడా ఆ ముగ్గురు దుర్భాషలకు దిగి పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించారు. పోలీసులు బలవంతంగా వైసీపీ మూకలను అక్కడి నుంచి పంపివేశారు.

84 మందికి రిమాండ్

ఎన్నికల సందర్భంగా జిల్లాలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి గురువారం 84 మందికి రిమాండ్ విధిస్తూ స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఆర్ ఆశీర్వాదంపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. దాచేపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఇరుపక్షాలకు చెందిన 33 మంది, పిడుగురాళ్లలో 50 మంది, నరసరావుపేట మొదటి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక్కరిని అరెస్టు చేసి గురువారం గురజాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ఆశీర్వాదం పాల్ ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించారు. కోర్టు ఆవరణలో మొదటి పట్టణ సీఐ సీహెచ్ కృష్ణారెడ్డి, పిడుగురాళ్ల సీఐ ఆంజనేయులు, ఎస్ఐలు సంధ్యారాణి, పఠాన్‌రబ్బానీ ఖాన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొట్టించుకున్న మాపైనే కేసులా?

పోలింగ్ రోజు తంగెడ గ్రామంలో జరిగిన పెట్రో బాంబుల దాడి కేసులో 32 మందిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ శివనాగరాజు తెలిపారు. గ్రామంలోని మెయిన్ స్కూల్ వద్ద పెట్రో బాంబులు, రాళ్లు, కర్రలతో జరిగిన దాడికి సంబంధించి వైసీపీకి చెందిన 22 మందిపై టీడీపీకి చెందిన 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. వైసీపీ మూకల దాడిలో టీడీపీకి చెందిన ఇద్దరు దివ్యాంగుల దుకాణాలు కాలిపోయాయని, పలువురు గాయపడ్డారని అయినా తమను అరెస్టు చేయడంపై టీడీపీ నాయకులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దెబ్బలు తిన్నది మేమే.. బాంబులు వేయించుకుంది మేమే.. కేసులు కూడా మాపై పెట్టడం ఎంతవరకు సబబు అంటూ మండిపడ్డారు.



రాయవరంలో పోలింగ్ బూత్ మూసివేసి పోలీసులపై సైతం దుర్భాషలాడుతున్న వైసీపీ మూకలు



నరసరావుపేటలో పోలీసుల సమక్షంలోనే టీడీపీ శ్రేణులపై వైసీపీ మూకల దాడి

సాగుకు.. సాకులు



నరసరావుపేట ప్రాంతంలో పొలం దుక్కి దున్నుతున్న రైతు

- ప్రణాళికే సిద్ధం చేయని వ్యవసాయశాఖ
- ఎన్నికల పేరుతో పట్టించుకోని అధికారులు
- రైతులు సమాయత్తమవుతున్నా అందుబాటులో లేని విత్తనాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. ఖరీఫ్‌లో సాధారణం కన్నా ఎక్కువగా వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణ శాఖ చెప్తోంది. వాతావరణ శాఖ చెప్పినట్లే ముందుగానే తొలకరి వర్షాలు మొదలయ్యాయి. వర్షాలతో సాగుకు రైతులు సిద్ధం అంటున్నారు. అయితే వ్యవసాయ శాఖ మాత్రం ఓ అడుగు వెనకే ఉన్నానంటోంది. ఎన్నికల పేరుతో వ్యవసాయశాఖ తాను నిర్వహించాల్సిన బాధ్యతలను విస్మరించింది. ఎన్నికలకు, వ్యవసాయశాఖకు సంబంధం ఏమిటో అర్థం కావడంలేదని రైతులు వాపోతున్నారు. గత ఏడాది తీవ్ర వర్షాభావంతో పంటలు సాగు చేయలేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది ఆశాజనకంగా వర్షాలు పడతాయన్న వాతావరణశాఖ తీపికబురు, వారం నుంచి కురుస్తున్న వర్షాలతో రైతులు కోటి ఆశలతో సాగు సిద్ధమయ్యారు. దుక్కులు దున్నే పనులు చురుగ్గా సాగుతున్నాయి. సాగుకు వేళాయినా ఇందుకు వ్యవసాయ శాఖ సన్న ద్ధంగా లేదు. సాగు ప్రణా ళికే ఇంకా సిద్ధం చేయ లేదు. విత్తన సరఫరాపై దృష్టి సారించలేదు. ఎన్నికల సాకు చూపుతూ వ్యవసాయ శాఖ సాగు విషయంలో ముందస్తు చర్యలు తీసుకోకుం డా మిన్నకు న్నది. ఎన్నిక లకు వ్యవసా యానికి ఎ టువంటి సం బంధం లే దు. అయినా వ్యవసాయ యంత్రాంగం ఇప్పటి వరకు ఖరీ ఫ్ సాగుకు సంబంధించి కనీస చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గత ఏడాది సాగు కోల్పోయిన రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుండటం వారిని ఆందోళనకు గురిచేస్తోంది.

ఇండెంట్లు కోరని అధికారులు

వివిధ పంటల సాగుకు అవసరమైన విత్తనాలకు సంబంధించి రైతుల నుంచి ఇప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు ఇండెంట్లు సేకరించలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఖరీఫ్‌లో రైతులు ఏఏ పంటలు ఎన్నెన్ని ఎకరాల్లో సాగు చేస్తారు.. ఏఏ విత్తనాలు అవసరం ఎంత అనే దాని గురించే అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. సకాలంలో సాగు పనులు చేపట్టకపోతే.. పంట చేతికొచ్చే వేళ ప్రకృతి వైపరీత్యాలు నష్టాన్ని కలిగిస్తాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వరి, మిరప, పత్తి గణనీయంగా సాగు చేస్తారు. వీలైనంత త్వరగా విత్తనాలు అందిస్తే.. విత్తేందుకు పొలాలను రైతులు సిద్ధం చేస్తున్నారు. ముందుగా విత్తన సరఫరాకు అధికారులు ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. సాగులో కీలకమైన భూసార పరీక్షల నిర్వహణలో కూడా అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు న్నాయి.

గత ఖరీఫ్‌లో బీళ్లుగా 2.88 లక్షల ఎకరాలు

గత ఖరీఫ్ కరువు కాలగర్భంలో కలసిపోయింది. పల్నాడు జిల్లాలో 2.88 లక్షల ఎకరాల్లో పంటలే సాగు చేయలేదు. పదేళ్లలో సాగు 41 శాతానికి పడిపోవడం గత ఏడాదే ప్రథమం. పత్తి, వరి సాగు గణనీయంగా పడిపోయింది. జిల్లాలో పంటల సాగు సాధారణ విస్తీర్ణం 4,85,360 ఎకరాలు కాగా 1,96,633 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. 1.55 లక్షల ఎకరాల్లో పత్తి, 1.03 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయలేదు. వరి సాగు రికార్డు స్థాయిలో తగ్గింది. గత ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం, సాగునీటి కరువుతో సాగును కోల్పోయిన రైతులు ప్రస్తుత ఖరీఫ్‌పై ఆశలు పెట్టుకున్నారు. జూన్‌లో పత్తి సాగుకు పొలాలను రైతులు సిద్ధం చేసుకుంటున్నారు. పత్తి విత్తనాలు, వరి సాగు చేసే భూములకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నామని జిల్లా వ్యవసాయశాఖాధికారి మురళి తెలిపారు. జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలను 50 శాతం రాయితీపై పంపిణీ చేపట్టామన్నారు. 421 ఆర్‌బీకేల ద్వారా పచ్చిరొట్ట విత్తనం పంపిణీ చేస్తున్నామన్నారు.

భావదేవా.. పాహిమాం

- భావదేవ నామస్మరణతో పులకించిన భావపురి
- కనుల పండుగగా భావదేవుని రథోత్సవం





శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ క్షీరభావన్నారాయణస్వామి రథోత్సవంలో పాల్గొన్న అశేష భక్తజన దృశ్యం

బాపట్ల, మే 23: బాపట్ల పట్టణంలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీక్షీరభావన్నారాయణస్వామి 1431వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం బావయ్య వైశాఖ పౌర్ణమి సందర్భంగా స్వామి వారి దివ్యరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి రథం బజారు నుంచి సూర్యలంకరోడ్డులోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వరకు రథాన్ని ఉత్సవంగా తీసుకెళ్ళి తిరిగి ఆలయానికి చేర్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి రథాన్ని లాగేందుకు ఆసక్తి చూపారు. భావనామస్మరణతో భావపురి పులకరించింది. బాపట్ల పరిసర ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తజనం విశేష సంఖ్యలో తరలివచ్చారు. భావదేవ పాహిమాం.. రాజ్యలక్ష్మీ రక్షమాం, శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీసమేత శ్రీ క్షీరభావన్నారాయణస్వామి బహుపరాక్, గోవిందా.. గోవిందా అంటూ భక్తులు చేసిన నినాదాలతో రథంబజారు, సూర్యలంకరోడ్డు మార్మోగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారిని ఉంచి పండితులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

పూజలలో పాల్గొన్న నాయకులు

భావదేవుని రథోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి రమాదేవి దంపతులతోపాటు పార్టీశ్రేణులు పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి ఉత్సవంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. వేలాదిమంది భక్తుల నడుమ కన్నులపండుగగా జరిగిన రథోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీనాయకులు ఇనగలూరి మాల్యాద్రి, ఆట్లప్రసాదరెడ్డి, కోకి రాఘవరెడ్డి, తెలుగుదేశపార్టీ నాయకులు ఇనగంటి గాంధీ, గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదేవిధంగా బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు, భావన్నారాయణస్వామి రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బందోబస్తు ఏర్పాటు...

బాపట్ల తిరునాళ్ళ సందర్భంగా భావదేవుని రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. భావన్నారాయణస్వామి దేవాలయం దగ్గర నుంచి సూర్యలంకరోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు వాహనాలు అడ్డురాకుండా బారికేట్లు పెట్టారు. భక్తులు మాత్రమే కాలినడకన వేడుకలలో పాల్గొనే ఏర్పాట్లు చేశారు.



ఘనవిజయం సాధించాలి

అల్లు అరవింద్



ఆశిష్, 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య నటించిన చిత్రం 'లవ్ మీ'. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. దిల్ రాజు, శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్సిత, నాగ మల్లిడి నిర్మించారు. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈ శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ "ఈ మూవీ కోసం చిత్రబృందం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా ఘనవిజయం సాధించాలి. 'లవ్ మీ' టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" అని అన్నారు. "లవ్ మీ' డిఫరెంట్ సినిమా. ఈ చాలెంజింగ్ స్క్రిప్ట్‌ను అరుణ్ తెరకెక్కించిన విధానం సూపర్బ్. కొత్తదనాన్ని కోరుకునే ప్రేక్షకులకి ఈ సినిమా తప్పక నచ్చుతుంది" అని నిర్మాత దిల్‌రాజు చెప్పారు. సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ "ఈ సినిమాతో దర్శకుడు అరుణ్ నాన్ లీనియర్ నేరేషన్‌కు కొత్త నిర్వచనం ఇచ్చారు" అని అన్నారు. చిత్ర దర్శకుడు అరుణ్ భీమవరపు మాట్లాడుతూ "ఈ సినిమాకు సీక్వెల్‌గా 'కిల్ మీ ఇఫ్ యు డేర్' వస్తుంది" అని చెప్పారు. హీరో ఆశిష్ మాట్లాడుతూ "ఈ సినిమా సక్సెస్‌పై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. సంగీత దర్శకుడు కీరవాణి, సినిమాటోగ్రాఫర్ పీసీ శ్రీరామ్ వంటి దిగ్గజాలు ఈ సినిమాకు వర్క్ చేయటంతో లక్కీగా ఫీలవుతున్నాం" అని చెప్పారు.

రాజు యాదవ్ ఓ ఎమోషనల్ రైడ్




టెలివిజన్ కామెడీ షో 'జబర్దస్త్'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు గెటప్ శ్రీను. తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఆయన.. మంచి కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల మనసులు గెలుచుకుని పాపులర్ కమెడియన్‌గా మారారు. ఆయన తొలిసారి హీరోగా నటించిన చిత్రం 'రాజు యాదవ్'. కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. కె.ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లేపల్లి సంయుక్తంగా నిర్మించారు. ఫన్, ఎమోషనల్ రైడ్‌గా తెరకెక్కిన 'రాజు యాదవ్' ఈ రోజే విడుదలవుతున్న సందర్భంగా హీరో గెటప్ శ్రీను మీడియాతో ముచ్చటించారు.

"దర్శకుడు నన్ను కలిసినప్పుడు మొదట నా పాత్ర గురించి చెప్పారు. భలే అనిపించింది. ఆ తర్వాత కథ వినగానే వెంటనే ఒప్పేసుకున్నా. ఈ కథను డైరెక్టర్ వాస్తవ సంఘటనల ఆధారంగా రాసుకున్నా.. క్యారెక్టర్ మాత్రం కల్పితమే. నేను ఇప్పటి వరకు చేసిన పాత్రల్లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది ఇదే. ఎప్పుడూ నవ్వుతూ ఉండటం మామూలు విషయం కాదు. కొన్ని సందర్భాల్లో ఈ పాత్రలో వంద శాతం ఇవ్వలేనేమోనని.. ఒక ఆర్టిస్ట్‌గా ఫెయిల్ అయిపోతానేమో అని అనుకున్న సందర్భాలూ ఉన్నాయి. అటువంటి సమయాల్లో దర్శకుడే నన్ను సపోర్ట్ చేశారు. ఈ సినిమాను దర్శకుడు కృష్ణమాచారి చాలా సహజంగా తెరకెక్కించారు. ప్రస్తుత తరం ప్రేక్షకులు రియలిస్టిక్ సినిమాలనే ఇష్టపడుతున్నారు. ఈ సినిమా కూడా సహజత్వం కోరుకునే ప్రేక్షకులందరికీ తప్పక నచ్చుతుంది" అని చెప్పారు.

'మంజుమ్మెల్ బాయ్స్' నిర్మాతలకు ఇళయరాజా లీగల్ నోటీసులు



మలయాళ బ్లాక్‌బస్టర్ చిత్రం 'మంజుమ్మెల్ బాయ్స్' నిర్మాతలకు ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. కారణం 'గుణ' చిత్రం కోసం ఇళయరాజా స్వరపరిచిన 'కమ్మని ఈ ప్రేమ లేఖలే' పాటను ఈ సినిమాలో వాడడమే. అనుమతి తీసుకోకుండా, రాయల్టీ ఫీజు చెల్లించకుండా ఇలా పాటను ఉపయోగించడం కాపీరైట్ చట్టాన్ని అతిక్రమించినట్లేనని ఇళయరాజా లాయర్ శరవణన్ అన్నాదురై నిర్మాతలకు పంపించిన నోటీసులో హెచ్చరించారు. ఈ విషయంపై 15 రోజుల్లో నిర్మాతలు తగిన విధంగా స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని ఆయన తెలిపారు. కాగా, రజనీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నటిస్తున్న 'కూలీ' సినిమాలోనూ తను సంగీతం అందించిన 'తంగా మగన్'(1983) చిత్రంలోని 'వా వా పక్కమ్ వా' పాటను కూడా అనుమతి లేకుండా వాడారని ఇళయరాజా, నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్‌కు ఈ నెల 2న నోటీసులు పంపిన సంగతి తెలిసిందే.



దర్శకుడిగా మరో కొరియోగ్రాఫర్



పలు చిత్రాలకు కొరియోగ్రఫీ నిర్వహించిన సతీశ్‌రాజ్ దర్శకుడవుతున్నారు. స్వీయ దర్శకత్వంలో ఎస్.ఆర్. మూవీ జంక్షన్ బేనరుపై ఓ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సంస్థ లోగోను సీనియర్ నటుడు మురళీమోహన్ ఆవిష్కరించారు. తన ఇష్టదైవం సాయిబాబా కావడంతో 'శ్రద్ధ. సబూరి' పేరుతో రూపొందించిన పాటను కొరియోగ్రాఫర్లు శేఖర్ మాస్టర్, విజయ్ బిన్నీ, నిర్మాత దామోదర ప్రసాద్ రిలీజ్ చేశారు. మూడు నిముషాల పాటలో మొత్తం కథ అర్థమయ్యేలా చూపించే దర్శకుడే కొరియోగ్రాఫర్ అనీ, ప్రతిభావంతుడైన సతీశ్‌రాజ్ దర్శకుడిగా మారడం ఆనందదాయకం అనీ మురళీమోహన్ చెప్పారు. సభలో పాల్గొన్న అతిథులందరూ దర్శకుడిగా కూడా సతీశ్‌రాజ్ విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ శిరీష, నిర్మాత అర్చన కూడా పాల్గొన్నారు.

కొత్త తేదీన సత్యభామ



కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'సత్యభామ'. ఇందులో ఆమె శక్తిమంతమైన పోలీసాఫీసర్ పాత్ర పోషించారు. ఈ చిత్రం విడుదల కొత్త తేదీకి మారింది. జూన్ 7న 'సత్యభామ'ను విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం గురువారం ప్రకటించింది. నవీన్ చంద్ర కీలకపాత్ర పోషించిన ఈ చిత్రానికి సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించారు. దర్శకుడు శశికిరణ్ తిక్క స్ర్కీన్‌ప్లే అందించడంతో పాటు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీ చరణ్ పాకాల. సినిమాటోగ్రఫీ: బి విష్ణు







పోలీసుల చేతగానితనంతో పిన్నెల్లి పరారీ

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు


ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే23: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి పరారీకి ఆంధ్రప్రదేశ్ పోలీసుల పక్షపాత వైఖరి, చేతగానితనం, అసమర్థతే కారణమని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపిం చారు. గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ పిన్నెల్లి అరెస్టు విషయంలో పోలీసుల వైఖరి ఎంతమాత్రం నమ్మశక్యంగా లేదని, ముందు అరెస్టు చేశామని, తరువాతేమో అరెస్టు కాలేదని, ఇతర రాష్ట్రాలకో, ఇతర దేశాలకో పారిపోయారనే లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్నది చూస్తుంటే బాధ్యతా యుతమైన అధికారులే ఎమ్మెల్యే పిన్నెల్లిని దగ్గరుండి అన్ని ఏర్పాట్లుచేసి విహార యాత్రకు పంపినట్టు స్పష్టంగా కన్పిస్తుందన్నారు. స్వయంగా ఢిల్లీ నుంచి ఈసీ ఆదేశించినా అరెస్టు చేయకుండా ఎవరి కళ్ళకు గంతలు కడతారని, రాష్ట్ర డీజీపీకి గాని, రాష్ట్ర ఎన్నికల సంఘానికి గాని బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. పోలింగ్ రోజునే వెబ్‌కామ్ ఫుటేజీని ఎందుకు చూడలేదు. కేసు ఎందుకు నమోదు చేయలేదు. సీసీ కెమెరాలో నమోదైనా నిజాలను ప్రజలకు చూపించటంలో విఫలమయ్యారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కళ్ళు తెరిసేవరకు రాష్ట్ర అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర డీజీపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర బలగాలను దించైనా పిన్నెల్లి సోదరులను అరెస్టు చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అధికారులు ఎవరైనా మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తుందన్న మత్తులో ఉంటే రేపు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.


మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పానకం తాగుతున్న న్యాయమూర్తి రవికుమార్

దుర్గమ్మ సన్నిధిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విజయవాడ(వన్‌టౌన్), మంగళగిరిసిటీ, మే23 : బెజవాడ కనకదుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీటీ రవికుమార్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈవో కేఎస్ రామారావు ఆలయ మర్యాదలతో న్యాయ మూర్తికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వారు పంచహారతుల సేవలో పాల్గొన్నారు.

మంగళగిరి నృసింహుని సేవలో.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీటీ రవికుమార్ గురువారం సతీసమేతంగా మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఎగువ సన్నిధిలో ఆలయ ఈవో, దేవదాయ శాఖ సహాయ కమిషనరు అన్నపురెడ్డి రామకోటిరెడ్డి, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. జస్టిస్ రవికుమార్ దంపతులు స్వామిని దర్శించుకుని, పానకాన్ని నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు న్యాయమూర్తికి తీర్థప్రసా దాలను అంద జేసి క్షేత్ర మహత్యాన్ని వివరించారు.

కౌంటింగ్ రోజు పటిష్ఠ చర్యలు

● పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్, ఎస్పీ మాలికా గార్గ్

నరసరావుపేట రూరల్, మే 23: పల్నాడు జిల్లాలో జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు స్ట్రాంగ్ రూములను అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో తెరిచే విధంగా చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేశ్ లత్కర్, ఎస్పీ మాలికా గార్గ్‌తో కలిసి నరసరావుపేట మండలం కాకాని వద్దగల జేఎన్టీయూలో ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఓట్ల లెక్కింపు ఏర్పాటు ప్రకడ్బందీగా చేయాలని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది ఎవరు అలసత్వం ప్రదర్శించకూడదని, పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ముందుగానే కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కౌంటింగ్ రోజున నిర్వహించవలసిన విధివిధానాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ మాలికా గార్గ్ మాట్లా డుతూ ఎన్నికల అనంతరం జరుగుతున్న పరిణామాల మీద ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుంది అన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అను మానితులను బైండోవర్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జూన్ ఆరో తేదీ వరకు ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం కానీ బాణాసంచాలు కాల్చడం వంటివి గాని నిషేధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రిటర్నింగ్ అధికారిచ జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, రిటర్నింగ్ అధికారి రమణ కాంత్‌రెడ్డి, సరోజ, ఈవీఎం నోడల్ అధికారి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

పోలీసుల తీరు సిగ్గుచేటు

● మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు


జీవీ ఆంజనేయులు

వినుకొండ, మే 23: రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం ఎవరి ఆధీనంలో పనిచేస్తుందో ఇప్పటికైనా ఎన్నికల సంఘం చెప్పాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు డిమాండ్ చేశారు. నేరుగా పోలింగ్ కేంద్రంలోకి చొర బడి ఒక ఎమ్మెల్యే అందరూ చూస్తూ ఉండగానే ఈవీఎంలను పగలకొడితే గుర్తు తెలియని వ్యక్తి అని కేసు నమోదు చేసిన దగ్గర నుంచి అతడి పరారీ పరి ణామాలన్నీ చూసిన ప్రజలందరిలో ఇవే సందేహాలు నెలకొన్నాయన్నారు. స్వేచ్ఛా యుత , పారదర్శక వాతావరణంలో ఎన్నికలు జరిగాయని ఇలాంటి పరిస్థితుల మధ్య ఈసీ ఎలా నమ్మకం కలిగించగలరని ప్రశ్నించారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈసీ, పోలీసుల పనితీరుపై ఈ మేరకు ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈవీఎంను పగల కొట్టిన రౌడీని పట్టుకోలేక పోవడం ఇంత పెద్ద రాష్ట్రంలో పోలీసు యంత్రాంగానికి, కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వారిపై అజమా యిషీ కలిగిన ఉన్న ఎన్నికల సంఘానికి సిగ్గుచేటు కాదా అని నిల దీశారు. మే 13 తేదీన ఈవీఎం విధ్వంసమైందని గుర్తించి, తర్వాత రోజు కేసులు పెట్టినప్పుడు హౌస్ అరెస్టు నుంచి తప్పించుకున్న వెంటనే పిన్నెల్లి సోదరులను ఎందుకు వెదికి పట్టుకోలేకపోయారో ఈసీ, పోలీసులు సమాధానం చెప్పాలని జీవీ ప్రశ్నిం చారు. ప్రస్తుత అరెస్టు ప్రయత్నాలకు ముందురోజు పి న్నెల్లి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చినా పోలీసులకే అతడి జాడ తెలియక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుం దన్నారు. మాచర్ల పట్టణంలో పీడబ్ల్యూడీ కాలనీలో ఇంట్లో భోజనం చేస్తుండగా తెలుగుదేశం పార్టీ నాయ కుడు కేశవరెడ్డి ఆయన అనుచరులపై కత్తులు, రాడ్లతో దాడికి పాల్పడిన ఎమ్మెల్యే సోదరుడు వెంక ట్రామిరెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చెయ్యా లన్నారు. నర్సరావుపేటలో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి వందల మంది అనుచరులతో చేతిలో ఇనుపరాడ్లు పట్టుకుని పోలింగ్ రోజున పట్టణంలో తిరుగుతున్నా పోలీసులు ఉందుకు కట్టడి చెయ్యాలేక పోయ్యారని నిలదీశారు. అదేవిధంగా నర్సరావు పేట తెలుగు దేశం పార్టీ అభ్యర్థి అరవిందబాబు కారు దహనం చేసిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లో యంత్రాంగం విఫలమైందని ఆక్షేపించారు. అందుకే కంటుతు డుపు చర్యలు కాకుండా నూతన ఎస్పీ ఇటు వంటి అరాచక శక్తులను అనిచివెయ్యాలని జీవీ కోరారు.


రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, తదితరులు

విజయ భాస్కరరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

● టీడీపీ నాయకులు వర్ల రామయ్య, దేవినేని ఉమా

● రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు

నరసరావుపేట రూరల్, మే 3: ఎన్నికల విధుల్లో భాగంగా మాచర్ల నియోజకవర్గానికి కంట్రోల్ రూమ్, వెబ్ క్యాస్టింగ్ పర్యవేక్షణ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అధికార వైసీపీకి పక్షపాత వైఖరిపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనాకు టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. విజయభాస్కర్ రెడ్డి సుమారు ఏడేళ్ల నుంచి పల్నాడు ప్రాంతంలో డీఎల్‌పీఓ, డీ.పీ.ఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత సుదీర్ఘకాలం పనిచేస్తున్న అధికారు లను అయా జిల్లాల నుంచి బదిలీ చేయడం జరిగింది. కానీ, విజయభాస్కర్ రెడ్డి బదిలీ కాకుండా స్థానిక శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సిఫారసు మేరకు మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లోకి తీసుకోవడం జరిగిందని ఆరోపించారు.. విజయభాస్కర్ రెడ్డి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సమీప బంధువు. ఈయన సుదీర్ఘకాలంగా మాచర్లలో విధులు నిర్వహిస్తూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే సమాచా రాన్ని గతంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిం దని, పల్నాడు జిల్లా కలెక్టర్ నామమాత్రంగా విచారణ జరిపి విజయభాస్కర్ రెడ్డికి అనుకూలంగా నివేదిక ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికల తేదీన పాల్వాయి గేటు గ్రామంలోనే 202 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను స్థానిక శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పగులగొట్టారు. ఈవీఎంను ధ్వంసం చేసిన సంఘటనను ఉద్దేశపూర్వకంగా వెలుగులోకి రానీకుండా విజయ భాస్కర్ రెడ్డి దాచిపెట్టారు. ఈ అంశలపై పూర్తి స్థాయి విచారణ జరిపి డీపీవో విజయభాస్కరరెడ్డిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.


ప్లాస్టిక్ పైపులు దగ్ధమౌతుండటంతో ఎగిసిపడుతున్న మంటలు

అగ్ని ప్రమాదం.. ప్లాస్టిక్ పైపులు దగ్ధం

గుంటూరు(కార్పొరేషన్), మే 23: పాత గుంటూరు శివార్లలోని శుద్ధపల్లి డొంకలో గల ప్రగతి నగర్ వద్ద గురువారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో ప్లాస్టిక్ పైపులు పెద్ద ఎత్తున కాలిపో యాయి. గుంటూరు నగరంలో గత ఆరేళ్ల క్రితం యూజీడీ పనులు చేపట్టిన షాపూర్జీ పల్లోంజీ కాంట్రాక్ట్ సంస్థ ప్రగతి నగర్ సమీపంలో ప్లాస్టిక్ పైపుల స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు పైపులు తరలించి పనులను చేపట్టారు. అయితే గత ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయి. దీంతో స్టాక్ పాయింట్ లో ఉన్న ప్లాస్టిక్ పైపులు అలాగే నిల్వ ఉండిపోయాయి. ఈ స్టాక్ పాయింట్ సమీపంలో నగరపాలక సంస్థకు చెందిన డంపింగ్ స్టాక్ పాయింట్ ఉంది. అందులో చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ మంటలు ఎగసివచ్చి ప్లాస్టిక్ స్టాక్ పాయింట్‌కు అంటుకున్నాయి. దీంతో పైపులు దగ్ధమయ్యాయి. సుమారు 1000కి పైగా పైపులు కాలిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక టీడీపీ, జనసేన పార్టీ నేతలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. ఫైరింజన్లు చేరుకొని మంటలను అదుపు చేశాయి.

తాడు తీసిన ప్రాణం..

● రోడ్డుకు అడ్డుగా కట్టిన తాడు గమనించక యువకుడి బలి

చేబ్రోలు, మే23: రోడ్డుకు అడ్డంగా కట్టిన తాడు మెడకు బిగుసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చేబ్రోలులో చోటు చేసు కుంది. మృతుడి బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. చేబ్రోలుకు చెంది న షేక్ తమీజ్ (32) భవన నిర్మాణరంగ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురు వారం చేబ్రోలు సెంటర్ నుంచి ఉప్పరపాలెం వైపు ద్విచక్రవాహనంపై వేగం గా వెళ్లుతున్న తమీజ్ రోడ్డుకు అడ్డంగా కట్టివున్న నైలాన్ తాడును గమనిం చకుండా ముందుకు వెళ్లాడు. దీంతో తాడు మెడకు చుట్టుకుని బిగుసుకుని కింద పడ్డాడు. తల, మెడకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే తమీజ్ మృతి చెందాడు. మృతుడుకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. చేబ్రో లు పోలీసులు సంఘటనపై విచారణ జరుపుతున్నారు.

బ్లేడ్ బ్యాచ్ ముఠా సభ్యులు ఇద్దరు అరెస్టు

● అపహరించిన కారు స్వాధీనం.. ● నిందితులకు రిమాండ్

విజయవాడ, మే23: బబ్బూరి గ్రౌండ్ సమీపంలో యాజమానిని గాయ పరిచి కారును అపహరించిన కేసులో భవానీపురం పోలీసులు ఇద్దరు బ్లేడ్ బ్యాచ్ సభ్యులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మహానాడుకు చెందిన జోగి వెంకటేశ్వరరావు ఈ నెల 21వ తేదీ రాత్రి 8 గంటలకు తన కారులో కిరాయికి పలువురిని ఎక్కించుకుని భవానీపురం వచ్చాడు. వారిని దింపి బబ్బూరి గ్రౌండ్ వైపునకు వెళుతుండగా ఇద్దరు కారును అడ్డగించి కారులో ఉన్న వెంకటేశ్వరరావును బయటకు లాగి కొట్టి గాయపరిచారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో భవానీపురం పోలీస్ కాలనీ రైతు బజార్ సమీపంలో ఉంటున్న బ్లేడ్ బ్యాచ్ సభ్యుడు పెయ్యల తరుణ్‌కుమార్ (25), వాంబేకాలనీ ఫ్లాట్ నెంబర్ 130లో ఉంటున్న బ్లేడ్ బ్యాచ్ సభ్యుడు ఓలేటి విఘ్నేశ్వరరావు ఆలియాస్ విగ్గు (20)ను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద ఉన్న కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. తరుణ్‌కుమార్‌పై సుమారు 10 కేసులకు పైగా ఉండగా, విఘ్నేశ్వరరావుపై ఐదారు కేసులు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులు ఒంటరిగా ఉన్నవారిని గుర్తించి వారిపై దాడి చేసి వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు, డబ్బులు అపహరిస్తుంటారని పోలీసులు తెలిపారు.


నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన బాపట్ల డీఎస్పీ మురళీ కృష్ణ

హత్యకేసులో నిందితుల అరెస్టు

● వివరాలు వెల్లడించిన బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ

బాపట్ల, మే 23: బాపట్ల పట్టణంలో ఈనెల 15వ తేదీన జరిగిన హత్యకు సంబంధించిన ఆరుగురు నిందితులను గురువారం బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పట్టణానికి చెందిన ప్రశాంత్ (25) అనే యువకుడిని కొంతమంది యువకులు బాపట్ల పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద హత్య చేసి పరారయ్యారు. మృతుడి అక్క ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా మొత్తం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి ముద్దాయి అయిన ఆదిపరెడ్డి కృష్ణారెడ్డికి మృతుడు ప్రశాంత్‌కు గతంలో గొడవలు ఉండటంతో మరో ఐదుగు రితో కలిసి ప్రశాంత్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారు. కృష్ణారెడ్డి, ఆర్.లక్ష్మయ్య, ద్వారకా చెర్ల లక్ష్మణ్, పంగా రోహిత్, కోమరిక ఈశ్వర్, బీ.అంకయ్యలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో పట్టణ సీఐ యు.శ్రీనివాసులు, పట్టణ పోలీసులు పాల్గొన్నారు.


స్వప్నం రాల్చిన అమృతం నాటికలోని ఓ సన్నివేశం

సందేశాత్మకంగా నాటికలు

● ముగిసిన తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీలు

● ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రదర్శనలు

పెదనందిపాడు, మే, 23: మండలంలోని వరగాని అంకమ్మగుడి ఆవరణలో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ ఆధ్వర్యంలో పోపూరి వీరయ్యచౌదరి కళా ప్రాంగణంలో నిర్వహి స్తున్న తెలుగు రాష్ట్రాల 8వ ఆహ్వాన నాటికల పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీలను మాజీ సర్పంచ్ పోపూరి పుణ్యకుమారి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి నాటి కగా చైతన్య కళాభారతి కరీంనగర్ వారి స్వప్నం రాల్చిన అమృతం ప్రదర్శించారు. రెండవ నాటికగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి మనస్విని, మూడవ నాటికగా ఉషోదయ కళానికేతన్ కత్రపాడు వా రి విముక్తి ప్రదర్శించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మానం పురి సత్యనారాయణ, మునుగు నాగభూషణం, అనంత ఉదయరా జులు వ్యవహరించారు. అనంతరం ప్రముఖ సినీ రచయిత దర్శ కులు ఎం.సంజీవిని పోపూరి వీరయ్యచౌదరి స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటక రచయిత కంది మళ్ళ సాంబశివరావు, మల్లాది శివన్నారాయణ, వేదిక చైర్మన్ ము త్తవరపు సురేష్, జరుగుల రామారావు, కళాపరిషత్ గౌరవాధ్యక్షులు ముద్దన రాఘవయ్య, అధ్యక్ష కార్యదర్శులు పోపూరి నాగేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, కమిటీ సభ్యులు బండారు రాంబాబు, చల్లా నాగరాజు, కొర్రపాటి రామారావు, పోపూరి సుధీర్, చెన్నుపాటి సురేంద్రబాబు, పోపూరి శివరామప్రసాద్, కొల్లా శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల హౌస్ అరెస్టు హేయం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్


కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, మే 23: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేయలేని పోలీసులు టీడీపీ నేతలను ఎలా అడ్డుకుంటారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో విమర్శిం చారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈవీఎంలు ధ్వంసంచేసి అరాచకం సృష్టిం చిన రామకృష్ణారెడ్డి, అతని వర్గీయుల దాడిలో గాయపడి తెలుగుదేశం కార్యకర్త లను పరామర్శించేందుకు తలపెట్టిన ఛలో మాచర్ల కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. పోలీసులు తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని, నేరస్థుడైన ఎమ్మెల్యేను పట్టుకోవడంలో ఆసక్తి చూపలేదన్నారు. అడుగడుగున పోలీసులను అడ్డుపెట్టి టీడీపీ కార్య కర్తల మనోస్థైర్యం దెబ్బతీయలేరన్నారు. గాయపడిన బాధితులు, కార్యకర్తలకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర, జిల్లా పార్టీ అండగా ఉంటుందన్నారు. పోలీసుల ఆంక్షలు తొలగించ గానే మాచర్ల నియోజకవర్గంలో పర్యటిస్తామన్నారు. కొంతమంది పోలీసు అధికారుల సహకారంతో తప్పించుకున్న పిన్నెల్లి బ్రదర్స్ వైసీపీ రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

● పల్నాడు ఉపాధ్యాయుల సమాఖ్య చైర్మన్ బీ.సంపత్‌బాబు


బీ.సంపత్‌బాబు

నరసరావుపేటటౌన్, మే 23: సార్వత్రిక ఎన్నికలలో పల్నాడు జిల్లా మాచర్ల అసెంబ్లీలోని పాల్వాయి గేట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు పల్నాడుజిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యా యులందరూ అండగా ఉంటామని పల్నా డుజిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య చైర్మన్ బి.సంపత్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు తన్నుకొంటుండగా పోలీస్ శాఖచూస్తూ ఉంటే మధ్యలో విధి నిర్వహణలో వున్న ఉపాధ్యా యులపై క్రమశిక్షణా చర్యలు ఆమోదయోగ్యం కాదన్నారు. ఆ బూత్‌లో సిబ్బంది మానసిక నరకం అనుభవించారన్నారు. మహిళా సిబ్బంది తీవ్ర ఆందోళన చెందుతు న్నారని, పోలింగ్‌బూత్‌ల రక్షణ పోలీసు బాధ్యత అని, ఉపాధ్యాయు లం ఎలా అడ్డుకోగలమని ప్రశ్నించారు. పీవో, ఏపీవోలపై తీవ్ర చర్యలకు ఉపక్రమించవద్దని ఎన్నికల సంఘం అధికారులకు సంపత్‌బాబు విజ్ఞప్తి చేశారు.



ఆదిలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజకీయ ప్రముఖులు

మోదుగుల ఆదిలక్ష్మికి ఘన నివాళులు

గుంటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాతృమూర్తి మోదుగుల ఆదిలక్ష్మి పెద్దకర్మ కార్యక్రమం గుంటూరు రెడ్డిపాలెం శ్రీరమాధామయిలో జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తాఫా, నూరి ఫాతిమా, మద్దాలి గిరి, అన్నాబత్తుని శివకుమార్, కరణం బలరాం, కరణం వెంకటేష్, మల్లాది విష్ణు, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, నామా నాగేశ్వరరావు, ముర గుడు హనుమంతరావు,, లేళ్ళ అప్పిరెడ్డి,మర్రి రాజశేఖర్, కావటి మనోహర్ నాయుడు, వడ్డే శోభనదీశ్వరరావు, రాజకీయ ప్రముఖులు, నాయకులు పాల్గొని ఆదిలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

రైతులను హింసించిన ప్రభుత్వం కూలక తప్పదు

● 1619వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే 23: రైతులను హింసపెట్టిన ప్రభుత్వం కూలక తప్పదని అమరావతికి 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు నిర సన దీక్షలు గురువారం నాటికి 1619వ రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. జూన్ 4తో రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. ఎన్నో పరిశ్రమలొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల గాల్సి ఉండగా సీఎం ఆడిన మూడు ముక్కలాటతో అన్నీ వెళ్ళి పోయాయని, రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేశాడని, ఐదు కోట్ల మంది అమరావతి కలను రూపులే కుండా చేశాడని జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. అమరావతి అభివృద్ధి చేయండి.. ఆ తరువాత మూడు కాకపోతే, 30 రాజధానులు పెట్టుకోమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమరా వతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు, దీక్షలు కొనసాగుతున్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00



ఉద్యోగావకాశాలు

➾ Campa కోలా రిలయన్స్ డిస్ట్రిబ్యూటర్ గుంటూరు వారికి Field Sales Officers కావలెను. జీతం : 22,000/- + ఇన్‌సెంటివ్స్, ARA - 99497 55955. AJG-191116

➾ పిడుగురాళ్ళ నందు ప్రముఖ ట్రాక్టర్ మరియు ఇంప్లిమెంట్స్ షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్ మెన్ కావలెను. ఫోన్ : 7995078155. SJAA-69

➾ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 8374272245. AJV-192818

EDUCATION

➾ మంచి ఉద్యోగం కావాలా? చదవండి B.Sc. ఫోరెన్సిక్ సైన్స్ / అగ్రికల్చర్ / డైరీ సైన్స్ / AI & ML; BBA; B.Voc. మెడికల్ ఇమేజింగ్ . అడ్మిషన్లకై సంప్ర : 84658 74867, మేరీ స్టెల్లా కాలేజ్, విజయవాడ. AJB-182328

అమ్మకము

➾ వడ్లమూడి విజ్ఞాన్ మెయిన్ గేట్‌కి 200 అ. దూరంలో నెలకి 50వేలు అద్దె వచ్చే 300 చ.గ ఉత్తరం ఫేస్, మెయిన్ రోడ్‌లో కమర్షియల్ బిట్ అమ్మకం, నోబ్రోకర్స్, సెల్ : 8309652217 AJG-191160

FLAT FOR SALE

➾ అంకిరెడ్డిపాలెం, నల్లపాడు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు వద్ద సాయి హోమ్స్ అపార్ట్‌మెంటు నందు రెండవ అంతస్తు నందు గల Ft No:- 203, అమ్మకానికి కలదు. 38 లక్షలు, కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర॥ 93966 51962 AJG-184769

పోయినవి

➾ శనక్కాయల మణికంఠ S/o. శనక్కాయల బాల గంగాధరమూర్తి, N.G.O. కాలనీ, 6వ లైను నివాసిని అయిన నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ N8448577ను జేబులో ఉంచి జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా అరండల్‌పేట ప్రాంతంలో జారిపోయినది. కావున సదరు పాస్‌పోర్ట్ ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు. సెల్ : 9642620475. AJG-184770

CHANGE OF NAME


➾ I, Parvin Noorbasha W/o. Shaik Baji Babu, D.No.4-06-82,1st lane, Hanumaiah Nagar, Koritepadu, Guntur - 7. A.P. India. I never changed my name and surname also. My name is Parvin Noorbasha since by birth. MA-77

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



గుంటూరు	- శివ సినిమా
గుంటూరు	- వి. ప్లాటినో సినిమా
గుంటూరు	- పివిఆర్ ది సినిమా
వేటపాలెం	- రామకృష్ణ కాంప్లెక్స్
కోసూరు	- వెంకటేశ్వర
చెరుకుపల్లి	- భాస్కర్ థియేటర్
అమరావతి	- శ్రీనివాస థియేటర్
వర్గపర్ల	- సీతారామ థియేటర్
మార్టూర్	- పద్మావతి శ్రీనివాస
బెల్లంకొండ	- గణేష్ మహల్
కొమ్మలపాడు	- అక్షర థియేటర్
ఏల్చూరు	- జయప్రద థియేటర్

SHUBHAM FILMS RELEASE- 9291630784, 8919386813

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి


కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల, మే 23 : ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా చెప్పటం జరిగిందని, ఓట్ల లెక్కింపుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో గురువారం వీక్షణా సమావేశం నిర్వహించారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి సూచించటం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఆ కేంద్రంలో నిబంధనల మేరకు టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్స్ ఏర్పాటుపై ఆయన పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, సీసీ కెమెరాల నిఘా ఉండాలన్నారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ చిత్రీకరించాలని ఆయన సూచించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఓట్ల లెక్కింపు, సిబ్బంది నియామకం, బారికేడ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈసీఐ మార్గదర్శకాల మేరకు జిల్లాలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి వివరించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, అదేమాదిరిగా ఓట్ల లెక్కింపునకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళుతున్నామంటూ కలెక్టర్ నివేదించారు. సమావేశంలో డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

తొలి సామాజిక విప్లవకారుడు గౌతమబుద్ధుడు : పీసీ సాయిబాబు

బాపట్ల,మే 23 : తొలిసామాజిక విప్లవకారుడు గౌతమ బుద్ధుడని ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గౌతమబుద్ధుని విగ్రహానికి డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీదేవి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులలో కులాధిపత్యాన్ని గౌతమబుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ శ్రీనివాసులు, ఆర్ఐ యలమంద, సిబ్బంది మణికంఠ, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే నిత్య ఆచరణీయం బుద్ధుని బోధనలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుదే రాజారావు అన్నారు. బుద్ధుని జయంతి సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గౌతమబుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గెలిచినా, ఓడినా ఇక ప్రత్యక్ష ఎన్నికలలో పోటీచేయను : కోన రఘుపతి

బాపట్లరూరల్, మే 23 : ప్రస్తుత ఎన్నికలలో తాను గెలిచినా, ఓడినా ఇక ముందు ఎన్నికలలో తాను కానీ, తన కుటుంబ సభ్యులు కానీ ప్రత్యక్ష ఎన్నికలలో పోటీచేయబోమని, కొంత విరామం ఇస్తామని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్లలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకున్న ప్రజలకు అభినందనలు తెలిపారు. పోలింగ్ రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసిన పోలీసులకు, నాయకులకు అభినందనలు తెలిపారు. మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఈవీఎంలను పగలగొట్టిన ట్లయితే అప్పుడే అక్కడ రీపోలింగ్‌కు ఎలక్షన్ కమిషన్ ఎందుకు జరిపించలేదని ప్రశ్నించారు.

జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి సిద్ధం : ఏవో

చెరుకుపల్లి, మే 23 : రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏవో టి.బాలాజీ గంగాధర్ చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ జీలుగ ప్రభుత్వ ధర రూ.88ఉండగా రాయితీపై రూ.44లకే అందిస్తారన్నారు. జనుము, రూ.88ఉండగా రూ.44లకు అందించడం జరుగుతుందన్నారు. పిల్లిపెసర రూ.134 ఉండగా రూ.67కి అందజేస్తామన్నారు. జీలుగ 39.5 క్వింటాళ్ళు, జనుము 23 క్వింటాళ్ళు, పిల్లిపెసర 40 క్వింటాళ్ళు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి సబ్సిడీపోను మిగిలిన నగదు చెల్లించి విత్తనాలను పొందాలన్నారు.

శ్రీకాళికమ్మకి రుద్రాభిషేకం


శ్రీ వీరభద్రస్వామి, కాళికమ్మ

కర్లపాలెం, మే 23 : మండల కేంద్రమైన కర్లపాలెం, ఏట్రవారిపాలెం గ్రామాలలో ఉన్న శ్రీ కాళికమ్మ వీరభద్రస్వామి ఆలయంలో 14వ వార్షిక వేడుకలలో భాగంగా గురువారం రుద్రాభిషేకం, మహాకుంభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళా భక్తులు, పూజారుల ఆధ్వర్యంలో కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. శ్రీ కాళికమ్మ అమ్మవారు వీరభద్రస్వామి గ్రామోత్సవాన్ని కర్లపాలెం, ఏట్రవారిపాలెం పురవీధులలో వందలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయం ముందు విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయానికి కూడా ప్రత్యేక విద్యుత్ అలంకరణ చేశారు. ఈ కార్యక్రమాలను కుంచాల సాంబిరెడ్డి, కొక్కిలిగడ్డ రామరాజు, కట్టా సుజాత, దుర్గా ప్రసాద్, నాగవర్ధనరెడ్డి, యాసిన్ తదితరులు పర్యవేక్షించారు.

జూనియర్ బాలికల రగ్బీ జట్టు ఎంపిక

కర్లపాలెం పంచాయతీ పరిధిలోని పెనుమెత్స కోటంరాజు జూనియర్ కళాశాల క్రీడాప్రాంగణంలో బాపట్ల జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల రగ్బీ జట్టు ఎంపికలు ఈనెల 25వ తేదీన జరుగుతాయని అసోసియేషన్ కార్యదర్శి పిట్టు సుబ్బారెడ్డి తెలిపారు. వివరాలకు 77025 64907, 90321 41718 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఎంపికైన బాపట్ల జిల్లా జూనియర్ బాలికల రగ్బీ జట్టును ఈనెల 30 నుంచి 31 వరకు విశాఖ పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు.

ZEENATH & HAMMUBI MEMORIAL TEACHER TRAINING INSTITUTE
(Sponsored Khaja Garib Nawaz Educational Society)
KANAGALA - 522 259, BAPATLA Dt, A.P.

NOTIFICATION
The following staff are required. Eligible candidates are submit the application to college office on are before 30-05-2024 at 5 P.M. Principal - 1, Philosophy - 1, Social - 1, Maths - 1, Physics - 1, Psychology - 1, English - 1, Librarian - 1
Sd/- Secretary & Correspondent.

బహిరంగ ప్రకటన
మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రేపల్లె బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... ఏట్రా శ్రీనివాసులరెడ్డి గారి కుమార్తెయున్నూ, పగడం చిన్న వెంకటరెడ్డి గారి భార్య పగడం భవాని ప్రసన్న గారి ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు పగడం భవాని ప్రసన్న గారికి ఋణం మంజూరు చేయును. షెడ్యూలు: గుంటూరు డి., నరసరావుపేట ఆర్.డి., బాపట్ల సబ్.డి. యిలాకా, యేట్రావారిపాలెం గ్రామ పంచాయితీ ఏరియాలోని కర్లపాలెం గ్రామ డి.నెం. 259-5రు యు. 2-57ట్లు మింజుమలె నాకు హక్కు గల యు 0-45ట్లులో పడమర వైపున డోరు నెం. 4-53రు సమీపమున నీకు భూ... పర్చి స్వాధీనపర్చిన ఆస్తికి హద్దులు : తూర్పు : పిట్టు పోలేరమ్మ గారి ఇల్లు కొంత, నా తాలూకు నిల్వ భూమి కొంత హద్దు, దక్షిణం: ఓదూరు పాప గారి ఇల్లు ఇల్లు హద్దు, పడమర : ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : సర్కారు డొంక. యీ హద్దుల మధ్యన గల చ.గ. 290-4లుకు సరియగు చ.మీ. 242.812చు నివేశన స్థలమున్నూ, అందలి ఆసెస్మెంటు నెం. 375రు గలిగి డోరు నెంబరు వేయబడని ఆర్.సి.సి. డాబా ఇల్లు. DOC NO: 2000/2019, S.R.O. పొన్నూరు.
లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.

బహిరంగ ప్రకటన
మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రేపల్లె బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... పైని ధనరాజు గారి కుమారుడు పైని నవీన్ గారి ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు పైని నవీన్ గారికి ఋణం మంజూరు చేయును. షెడ్యూలు: బాపట్ల డి., చెరుకుపల్లి సబ్ డి. యిలాకా, చెరుకుపల్లి మండలం, ఆరేపల్లి గ్రామ పంచాయితీ యేర్యాకు చెందినటువంటిన్నీ పైన వ్రాయబడిన రీత్యా మాకు సంక్రమించినది మాకు సంపూర్ణ హక్కుభుక్తములు కలిగిన మా స్వాధీనానుభవములో ఉండి ఈ రోజున నీకు మేము విక్రయించి స్వాధీనపర్చిన స్థలం ఆరేపల్లి గ్రామ డి.నెం. 369-7రు లోపలైయుండి ఆరేపల్లి గ్రామ పంచాయితీ, ఆరేపల్లి ఉరప్పాలెం, డోర్ నెం. 4-105రు గల ఇంటికి సమీపమున గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు తూర్పు : అమర్తలూరి రాజమ్మ గారి ఆస్తి హద్దు అ. 59 అం.9లు, పడమర : చెట్టుపల్లి ఏరంటీని గారి ఇంటి స్థలం హద్దు అ. 58 అం.6లు, ఉత్తరం : పంచాయితీ బజారు హద్దు అ. 44 అం. 6లు, దక్షిణం : రెబ్బా మధు గారి స్థలం హద్దు 44 అడుగులు, యీ హద్దుల మధ్య చ.అ. 2616.28లు లేక చ.గ. 290.69లు లేక చ.మీ. 243.04చు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము. DOC NO: 3088/2023, S.R.O. చెరుకుపల్లి.
లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.

రేపల్లెలో పేరుకుపోయిన చెత్తాచెదారం

● దృష్టిసారించని మున్సిపల్ అధికారులు
● అంటువ్యాధుల బారిన పడుతున్నామంటూ ప్రజలు ఆవేదన

రేపల్లె, మే 23 : పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి ఉండటంతో దోమలు వృద్ధి చెంది అంటువ్యాధుల బారిన పడుతున్నామంటూ పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘంలోని ప్రధాన కూడళ్లలో నాలుగు రోజులుగా చెత్తాచెదారం తీయకపోవటంతో వ్యర్థాల దుర్వాసనతో దోమలు విజృంభించటంతో విషజ్వరాల బారిన పట్టణ వాసులు పడుతున్నారు. ఇప్పటికి పలుమార్లు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తెలిపినా పట్టించుకోవటం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని నిజాంపట్నం రోడ్డులో, మసీదు సెంటర్, రంగా బొమ్మ వీధి, బొమ్మ సెంటర్, పెట్రోల్ బంక్ వద్ద, అయోవా గర్ల్స్ హైస్కూల్ సమీపంలో, కృష్ణాటాకీస్ వెనుక భాగాన, ఓపెన్ థియేటర్ వెనుక, మార్కెట్ పక్కబజార్‌లో చెత్తాచెదారం విపరీతంగా పేరుకుపోయాయి. ఆయా వార్డు ప్రజలు శానిటరీ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి చెత్త తొలగించాలని విన్నవించుకున్నా పట్టించుకోవటం లేదంటూ పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. రోజులు తరబడి వ్యర్థాలు పేరుకుపోతుంటే దుర్వాసనతో ఉండలేని పరిస్థితి నెలకొందంటూ పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారుల దృష్టి సారించి చెత్త తొలగించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.


పట్టణంలోని పెట్రోల్ బంక్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం


రంగాబొమ్మ వీధి సమీపంలో మెయిన్‌రోడ్డు పక్కన భారీగా పేరుకుపోయిన చెత్త


మసీదు సమీపంలో చెల్లాచెదురైన వ్యర్థాలు, చెత్త

వైభవంగా శ్రీభావన్నారాయణస్వామి కల్యాణమహోత్సవం


శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీక్షీరభావన్నారాయణ స్వామివారికి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

బాపట్ల, మే 23 : శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీక్షీరభావన్నారాయణస్వామి 1431వ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీవారి కల్యాణోత్సవం ఉదయం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీరాజ్యలక్ష్మీ తాయారు పుట్టింటివారైన కొండపాటూరి గ్రామవాస్తవ్యులు అప్పారావు సీతామహాలక్ష్మీ, అప్పాజి సరోజ దంపతులు పుట్టింటి మర్యాదగా తలంబ్రాలు, మెట్టెలు, మంగళసూత్రాలు అమ్మవారికి సమర్పించి కన్యాదానం చేశారు. స్వామివారి కల్యాణోత్సవంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు గ్రామస్తులు 18 మంది ఉభయ దాతలుగా కూర్చొని స్వామివారికి కన్యాదానం చేశారు. కల్యాణానంతరం స్వామివారిని గరుడ వాహనంపై నగరోత్సవాన్ని వేదపండితులు అంగరంగవైభవంగా మేళతాళాలతో నిర్వహించారు.

లలిత త్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం అనంతరం శ్రీలలిత త్రిపురసుందరి పీఠం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ భక్తులకు అన్న సంతర్పణ

శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీసమేత శ్రీ క్షీరభావన్నారాయణస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నసంతర్పణకు వచ్చిన భక్తులకు అన్నంసతీష్ ప్రభాకర్ స్వయంగా ప్రసాదాలను వడ్డించారు. సుమారు 10 వేల మందికి పైగా భక్తులు ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.


గరుడ వాహనంపై నగరోత్సవం బయలుదేరి శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీసమేత క్షీరభావన్నారాయణస్వామి


భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్

25న ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాల పరీక్షలు

బాపట్ల, 23 : ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఈనెల 25వ తేదీన బాపట్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 200మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. వీరి కోసం సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 8.30 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.

రంగస్థల నటుడు అల్లాభక్షి మృతి


అల్లాభక్షి (ఫైల్)

బాపట్ల,మే 23 : ప్రముఖ రంగస్థల నాటక రచయిత, నటుడు అల్లాభక్షి గురువారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి సీనియర్ పాత్రికేయుడు రావూరి నరసింహవర్మ, పలువురు పట్టణ ప్రముఖులు, పాత్రికేయులు తీవ్ర సంతాపం తెలియజేశారు. ప్రముఖ సినీనటుడు పిఎల్ నారాయణకు అత్యంత అప్తుడు. ఆయన మృతి తీరని లోటని రంగస్థల నటులు, రచయితలు, సాహితీభారతి రచయితలు సంతాపం తెలియజేశారు.

ఘనంగా వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలు

బాపట్ల, మే 23 : బాపట్ల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పుట్టినరోజు సందర్భంగా గురువారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి నరేంద్రవర్మకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బాపట్ల పట్టణం 4వ వార్డులో పరిశా రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలను తెలిపారు. ఈవేడుకలలో గొలపల శ్రీనివాసరావు, కర్పూరపు రామారావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, రైలుపేట 4వ వార్డు యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ

బాపట్ల, మే 23 : బాపట్ల ఉమ్మడికూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం నాయకులు పార్టీ కార్యాలయంలో ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం నరేంద్రవర్మ జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాపట్ల ఏరియా వైద్యశాలలోని గర్భిణులకు, రోగులకు పండ్లు, బ్రెడ్‌లు, మజ్జిగను నరేంద్రవర్మ మిత్రులు పంపిణీ చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లం సరోజినీ, గొలపల శ్రీనివాసరావు గర్భిణులకు పండ్లను పంపిణీ చేశారు.

జమ్ములపాలెం గ్రామంలో...

బాపట్ల రూరల్, మే 23 : బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో బాపట్ల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలను గురువారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేక్‌ను గ్రామ టీడీపీ నాయకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కంకటపాలెం, అప్పికట్ల, పూండ్ల, గుడిపూడి, భర్తీపూడి, వెదుళ్ళపల్లి, పిన్నిబోయనవారిపాలెం, నందిరాజుతోట తదితర గ్రామాలలో నరేంద్రవర్మ జన్మదిన వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

పిట్టలవానిపాలెంలో...

పిట్టలవానిపాలెం, మే 23 : బాపట్ల నియోజకవర్గ జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలను పిట్టలవానిపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి అఫ్జల్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మంరాజు వెంకటపతిరాజు, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, మోదుగుల శంకర్‌రెడ్డి, జాలాది లోకరాజ్యుడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పిట్టు సాయిబాబారెడ్డి, చందోలు గ్రామ టీడీపీ యువనాయకులు సయ్యద్ నిజాం, ఆయా గ్రామ పార్టీల టీడీపీ అధ్యక్షుడు కలకోట చక్రధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బోలగాని వెంకటసులోచన నారాయణ, మహ్మద్ రజాక్, గుడారు వెంకయ్య, అంజిబాబు, పందరబోయన విష్ణువర్దన్, మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణంరాజు, టీడీపీ మండల మైనార్టీ నాయకుడు షేక్ మీరా, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు హుస్సేన్‌బేగ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చందోలు గ్రామానికి చెందిన రైల్వేబోర్డు మాజీ సభ్యులు, టీడీపీ నాయకులు ఎం.ఎస్ మోసిన్ నియాజి ఆధ్వర్యంలో గురువారం చందోలులోని శ్రీ ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందోలు గ్రామ టీడీపీనాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, మండల జనసేనపార్టీ అధ్యక్షులు ఎం.హుస్సేన్‌బేగ్, టీడీపీనాయకులు ఎస్‌కె.దరియా, షేక్.సలీం, అరీఫ్, ముజుబ్, ఎండి ఫజల్, సయ్యద్ జాఫీర్, టీడీపీ మండల మైనార్టీ నాయకులు షేక్ మీరా, షేక్.అహ్మద్, ఎస్‌కే ఆదం తదితరులు పాల్గొన్నారు.


నరేంద్రవర్మ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బాపట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కర్లపాలెం మండలంలో..

కర్లపాలెం, మే 23 : మండలంలోని పలుగ్రామాలలో గురువారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలను టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు ఘనంగా నిర్వహించారు. కర్లపాలెం టీడీపీ కార్యాలయంలో, దమ్మనవారిపాలెం, పేరలి, పాతనందాయపాలెం తదితర గ్రామాలలో కేక్ కట్ చేసి నరేంద్రవర్మకు శుభాకాంక్షలు తెలిపారు. పలుగ్రామాలలో మిఠాయిలు, కేకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకటస్వామి, షేక్ బాజి, పఠాన్ అహ్మద్‌బాషా, పిట్ల వసంతరెడ్డి, పులుగు సముద్రాలురెడ్డి, మాదసాని బాలాజి, పేరలి బాలకృష్ణమూర్తి, కర్లపాలెం మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, నాగేంద్రరెడ్డి, దాసు, పేరలి ధనుంజయ, బెజ్జం వెంకటేశ్వర్లు, చిన్న, గఫూర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.


నరేంద్రవర్మ జన్మదిన వేడుకల కేక్ కట్ చేస్తున్న ఎండీ అఫ్జల్, డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి తదితరులు


వేగేశన నరేంద్రవర్మ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

వీరాంజనేయ స్వామికి వైశాఖ పూర్ణిమ పూజలు


విశేషాలంకరణలో జంపని వీరాంజనేయ స్వామి

వేమూరు, మే 23 : మండలంలోని జంపని గ్రామంలో ఉన్న వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం వైశాఖ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి విశేష పూజలు జరిపారు. నాదెండ్ల సురేష్‌బాబు దంపతులు ఉదయం స్వామిని విశేషంగా అలంకరించారు. సహస్ర అష్టోత్తర శతనామ పూజ అనంతరం పల్లకి ఉత్సవం జరిపారు. భక్త సమాజాల వారు లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణ హనుమాన్ చాలీసా పారాయణ చేసి పలు భజన కీర్తనలు ఆలపించారు. సనిశెట్టి సురేంద్ర దంపతులు ప్రసాదం పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో గుండిపార్వతి అమ్మవారి వార్షికోత్సవాలు

భట్టిప్రోలు, మే 23 : స్థానిక హిందూ శ్మశాన వాటికలో ఉన్న గుండిపార్వతి అమ్మవారి వార్షికోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిత్య పూజ, చద్ది నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించి తమ భక్తిని చాటుకున్నారు భక్తులు. దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గురువారం రాత్రి దేవస్థానంలో ఆవరణలో భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గుండిపార్వతి అమ్మవారి వార్షికోత్సవాలను కాపు సంఘీయులు పర్యవేక్షించారు.


భట్టిప్రోలులో జరిగిన గుండి పార్వతి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

భట్టిప్రోలు బౌద్ధస్థూపాన్ని అభివృద్ధి పరచాలి

భట్టిప్రోలు, మే 23: బుద్ధుడు నడయాడిన మార్గాన్ని యువత అనుసరించాలని అప్పుడే ఆయన ఆశయ సాధన సాధ్యపడుతుందని ఆది ఆంధ్ర నవ బుద్ధిస్టు సొసైటీ అధ్యక్షుడు న్యాయవాది దోవా రమేష్ రాంజీ అన్నారు. బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం మండలంలోని కోళ్ళపాలెంలో గల బుద్ధుని విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బౌద్ధమత్తాన్ని ఆచరించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా విడిపోయి ఉన్నటువంటి భారత సమూహాన్ని ఒకే తాటి పైకి తెచ్చారన్నారు. రేపల్లె ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభి వృద్ధి చెందాలంటే పురాతన బౌద్ధక్షేత్రంగా విరాజిల్లిన భట్టిప్రోలు బౌద్ధస్థూపాన్ని అభివృద్ధి పరచాల్సిన అవసరంగా ఉందన్నారు. 10 సంవత్సరాల క్రితమే భట్టిప్రోలులో 40అడుగుల ధ్యాన బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసేందుకు రూ.60 లక్షలు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు సగంలోనే నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గొర్రుముచ్చు శాంతకుమార్, జి. సురేష్‌కుమార్, న్యాయవాదులు ఎ.బ్రహ్మేశ్వరరావు, కె.కిషోర్, సొసైటీ సభ్యులు పంతగాని నాగేశ్వరరావు, కె.బాబూరావు, పి.శివవెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్‌సభ్యులు భాను, దోవా రగు, జి.బాబ్జి, నీలా వాసుబాబు, మేరుగ కిరణ్‌కుమార్, కె.నాంచారయ్య పాల్గొన్నారు.

వైభవంగా నూకాలమ్మ అమ్మవారి తిరునాళ్ల


శ్రీనూకాలమ్మ తల్లి

చెరుకుపల్లి, మే 23 : మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి తిరునాళ్ల గురువారం కన్నులపండువగా జరిగింది. తిరునాళ్ల సందర్భంగా ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేందుకు మండలంలోని పలు గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర, రవికలు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ పూషడపు దుర్గాప్రసాద్ తీర్థప్రసాదాలను అందించారు.

బడిబాట దిశగా దివ్యాంగులైన చిన్నారుల సర్వే

భట్టిప్రోలు, మే 23 : ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు విద్యను అందించడమే లక్ష్యంగా మండలంలో సర్వే నిర్వహిస్తున్న ట్లు ఎంఈవో-2 ఎస్ దేవరాజ్ తెలియజేశారు. మండలంలో గురువారం ప్రత్యేక అవసరాల చిన్నారులను గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 0 నుంచి 18 సంవత్సరాలు కలిగిన ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను గుర్తించేందుకు జూన్ 9వ తేదీ వరకు సర్వే జరుగుతుందన్నారు. ఐఈడీ టీచర్ మేరీ ఇవాంజలిన్, కె.రత్నాకర్ లు ఇంటింటికి తిరిగి దివ్యాంగులైన చిన్నారులను 13 మందిని గుర్తించారన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను బడిబాట దిశగా తీసుకువెళ్లేందుకే సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సాధారణ పిల్లలతో పాటుగా ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు కూడా విద్యకు దగ్గరగా ఉండేందుకు ఈ సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ ప్రక్రియ సమగ్రశిక్ష సమ్మిళిత విద్య విభాగానికి చెందిందని తెలియజేశారు ప్రత్యేక అవసరాలు కలిగి న చిన్నారులు తల్లిదండ్రులు ఈ సర్వేకు సహకరించి చిన్నారుల అభివృద్ధికి సహకరించాలని ఎంఈవో-2 దేవరాజ్ కోరారు.


మండలంలో సర్వే నిర్వహిస్తున్న ఎంఈవో-2 దేవరాజు, ఉపాధ్యాయులు

ముగిసిన శ్రీలలితాంబ కల్యాణ మహోత్సవం

చుండూరు మే 23 : వలివేరులోని 10వ శతాబ్దం నాటి శ్రీలలితాంబ స్వయంభువేశ్వర్ల స్వామివార్ల కల్యాణ మహోత్సవం గు రువారం సాయంత్రం రథోత్సవంతో ముగిసింది. పుష్పశోభితంగా అలకరించిన దేవాలయంలో బుధవారం రాత్రి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీస్వామివారి, అమ్మవారి కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు కల్యాణ వేడుకలను తిలకించారు. అమ్మవారి తరపున దేవాలయ వంశపారంపర్య ట్రస్టీ బలభద్రపాత్రుని రాంబాబు కుటుంబసభ్యులు స్వామివారి తరపున మాజేటి వంశీయులు వంశాచారంగా వస్తున్న సంప్రదాయం ప్రకారం స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, కానుకలు అందించారు. సాయంత్రం జరిగిన రథోత్సవంలో గ్రామస్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు

చెరుకుపల్లి, మే 23 : పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో టి.నవీన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 31వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు జరుగుతాయని తెలిపారు. మూడు మండలాలకు ఒక పరీక్షా కేంద్రాన్ని కేటాయించారన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో లక్ష తమలపాకుల పూజ

అద్దంకిటౌన్, మే 23: శింగరకొండ ప్రసన్నాంజనేయల స్వామివారికి గురువారం పౌర్ణమి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్నాంజనేయస్వామికి లక్ష తమలపూలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

కమనీయం లక్ష్మీతిరుపతమ్మ, గోపయ్య స్వామి కల్యాణోత్సవం


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వామి

వేటపాలెం(చీరాల), మే 23 : మండల పరిధిలోని రామన్నపేటలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి వార్ల కల్యాణ మహోత్సవం గురువారం శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా జరిగింది. పసుపు, కంకుమ వితరణ జరిగింది. కల్యాణ మహోత్సవంలో పృథ్వీ చెంచుసుబ్బారావు, నాగవేణి దంపతులు పీటల మీద కూర్చుని కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, సుజాత దంపతులు పాల్గొని స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలను బహూకరించారు. కల్యాణ క్రతవు అనంతరం సుమారు 1800 మందికి అన్నప్రసాద వితరణ జరిగింది. అనంతరం శ్రీ విఘ్నేశ్వర కనక నాగారపమ్మ కోలాట భక్త సమాజం వారిచే కోలాట ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో బులసల సాంబశివరావు, రామలింగం, లక్ష్మీప్రసాద రావు, జడ్పీటీసీ సభ్యుడు బండ్ల తిరుమలాదేవి, బండ్ల బాబు, గమ్మడి సుశీల, పేరిసెట్ల పద్మజ, పిచ్చుక సునీత, సజ్జా రాజ్యలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు బండ్ల సురేంద్ర బాబు, ఉమామహేశ్వరరావు, దేవన కిషోర్, బోనసల కిషోర్, బట్టా సురేంద్ర, కర్ణ కుమారస్వామి, ఉమ్మిడి భద్రయ్య, సోమశేఖరరావు, వెంకటేశ్వర్లు, బాలసుబ్రమణ్యం, లవకుమార్, యలమందేశ్వరరావు, తులసి బాబు, రామలక్ష్మి, విజయపర్వత రెడ్డి, రేణుక, మాధతి, ప్రసన్న లక్ష్మి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో కొణిదెన ఆలయాలు

- పడిపోతున్న గోడలు
- పూజలకు వెళ్లాలంటే భయపడుతున్న భక్తులు
- పట్టించుకోని దేవదాయ, పురావస్తు శాఖ అధికారులు
- చోళరాజుల కట్టడాలు కనుమరుగయ్యే ప్రమాదం
- అభివృద్ధి చేయాలని గ్రామస్థుల విజ్ఞప్తి


చెన్నకేశవ స్వామి దేవాలయం


శిథిలావస్థలో వేణుగోపాలస్వామి మందిరం


కూలిన చెన్నకేశవస్వామి ఆలయ గోడలు

బల్లికురవ, మే 23 : క్రీస్తు శకం 11వ శతాబ్దపు నాటి పురాతన దేవాలయాలు ఇప్పుడు శిథిలావస్థకు చేరాయి. కొంత కాలానికి పూర్తిస్థాయిలో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. దేవాలయాలకు భక్తితో వెళ్లాల్సిన భక్తులు ప్రతి రోజు భయం భయంతో వెళుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు గోడలు పడిపోతాయో అని ఆందోళనలో ఉన్నారు. ఎంతో విలువ కలిగిన భూములు ఉన్న దేవాలయాల గురించి మాత్రం దేవదాయ శాఖ, పురావస్తు శాఖ అధికార్లు పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రసిద్ధ దేవాలయాల గురించి ఎన్ని మార్లు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టీపట్టనట్లు ఉన్నారని వారు ఆరోపిస్తున్నారు.

బల్లికురవ మండలం అంటే గుర్తుకు వచ్చేది చోళరాజులు పరిపాలించిన కొణిదెన గ్రామం. ఇక్కడ అప్పట్లో రాజులు 101 బావి, కోటి ఒక్క శిలను ప్రతిష్ఠించారు. అప్పట్లోనే గ్రామంలో రోజులు వేణుగోపాలస్వామి, చెన్నకేశవస్వామి దేవాలయాలను ప్రతిష్ఠించారు. వందల సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన రెండు దేవాలయాలు ఇప్పుడు శిథిలావస్థకు చేరాయి. అలానే ఈ గ్రామంలో ఎన్నో శాసనాలు కూడా ఉన్నాయి. పలు మార్లు పురావస్తు శాఖ అధికారులు కూడా ఈ గ్రామాన్ని సందర్శించి ప్రసిద్ధ దేవాలయాలను అభివృద్ధి చేస్తామని గ్రామస్థులకు చెప్పారు. అయినప్పటికీ ఇంత వరకు ఈ దేవాలయాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. దీంతో దేవాలయాల గోడలు పడిపోతున్నాయి. దేవాలయంలో ప్రశాంతంగా కూర్చుని పూజలు చేయాలన్న భక్తులు భయాందోళన చెందుతున్నారు. దేవదాయ శాఖ, పురావస్తు శాఖ అధికారులు ఒకరిపై ఒకరు అభివృద్ధి పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆరు మసాల కిందట పడిపోయిన చెన్నకేశవ స్వామి దేవాలయ గోడ నిర్మాణానికి ఇంత వరకు ప్రతిపాదనలు కూడా పంపలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల గ్రామ ప్రజలు ఇదే గ్రామంలో చోళరాజుల కాలంనాటి బ్రహ్మ గుండంను విరాళాలతో అభివృద్ధి చేపట్టారు. దేవాలయాలను నిర్మించాలంటే నిధులు పెద్ద ఎత్తున కావాలని ప్రభుత్వం వెంటనే స్పందించి పురాతన దేవాలయాలను అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుతున్నారు. దేవాలయాల అర్చక స్వాములు కూడా దేవాలయాలను అభివృద్ధి పరచాలని ఇప్పటికే గ్రామ ప్రజలను కలిసి పలుమార్లు విన్నపాలు కూడా చేశారు. దేవాలయాలకు గతంలో వందల ఎకరాల భూములు ఉన్నాయని ఇప్పుడు అభూములు కొన్ని ఆక్రమణలో ఉన్నాయని తక్షణమే ప్రభుత్వం రికార్డు ప్రకారం దేవాలయాల భూములను వెలికి తీసి దేవాలయాలను అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయానికి వెళ్లాలంటే భయంగా ఉంది



మా గ్రామంలో పురాతన కాలంలో చోళరాజులు ఏర్పాటు చేసిన ప్రసిద్ధ దేవాలయాలు ఇప్పుడు శిథిలావస్థకు చేరాయి. సుమారు 11 వందల సంవత్సరాల కాలం నాటి దేవాలయాలు కావడంవలన గోడలు పడిపోతున్నాయి. భక్తులు ఆలయానికి వెళ్లాలంటే భయపడుతున్నారు. వెంటనే దేవాదాయ శాఖ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయాలి. అలానే గ్రామంలో ఉన్న శాసనాలను భద్రపరచాలి.

\- గుత్తి శ్రీనివాసరావు, కొణిదెన

అధికారులకు చెప్పాం



పురాతన దేవాలయాలు దెబ్బతిన్న విషయాన్ని అధికారులకు చెప్పాం. గతంలో కూడా వేణుగోపాల స్వామి దేవాలయం గోడ దెబ్బతినగా వెంటనే ఈ విషయాన్ని గ్రామస్థులకు అధికారులకు సమాచారం అందించాం. అలానే ఇప్పుడు కొండ మీద ఉన్న చెన్నకేశవ స్వామి దేవాలయం గోడలు పడిపోతున్నాయి. అధికారులు వెంటనే స్పందించాలి. పూ జలు చేసే సమయంలో లోపల ఉండే భక్తులు భయపడుతున్నారు.

\- అయినవోలు శోభనాచార్యులు, దేవాలయాల అర్చక స్వామి


విచారిస్తున్న డీఎల్‌పీవో హనుమంతరావు

నిధుల దుర్వినియోగంపై విచారణ

ఇంకొల్లు, మే 23 : ఇంకొల్లు పంచాయతీలో రెండేళ్ల కిందట అప్పటి పంచాయతీ కార్యదర్శి మరియదాసు సంతకాన్ని సర్పంచ్ ఏజర్ల ప్రసన్న ఫోర్జరీ చేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు వచ్చిన అభియోగంపై డీఎల్‌పీవో హనుమంతరావు గురువారం ఇంకొల్లులో విచారణ చేపట్టారు. అప్పటిలో కంప్యూటర్ అపరేటర్, సర్పంచ్ కుమ్మక్కై కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి బిల్లులు అప్‌లోడ్ చేసి నిధులను డ్రా చేసినట్లు 11వ వార్డు మెంబరు రావి మధు కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ ఆదేశాల మేరకు గురువారం డీఎల్‌పీవో విచారణ చేసారు. అప్పటి కార్యదర్శి మరియదాసు, గుమస్తా కృపాచారి, సర్పంచ్ ఏజర్ల ప్రసన్నను విచారించి వివరాలు సేకరించారు. అనంతరం పంచాయతీ కార్మికులు తమకు 3 నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ఇప్పించాలని డీఎల్‌పీవోకు విన్నవించారు. ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే చేపించాలని, కార్మికులకు 2 నెలల జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి కోటి నాగయ్యకు సూచించారు.

నర్సరీ పెంపకానికి లైసెన్సులు తీసుకోవాలి

మార్టూరు, మే 23 : ఈ ఏడాది కొత్తగా నర్సరీలను సాగు చేసే రైతులు తప్పనిసరిగా లైసెన్సులను తీసుకోవాలని ఉద్యాన అధికారి బీ హనుమంతనాయక్ గురువారం ప్రకటనలో కోరారు. మార్టూరు బల్లికురవ సంతమాగులూరు మండలాలలో నూతనంగా నర్సరీలను సాగు చేసే వారు లైసెన్సుల కోసం ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. అదేవిధంగా గతంలో నర్సరీలను నిర్వహించే రైతులు రిజిస్టర్లు, బిల్లులు, నారు అమ్మిన వారి వివరాలు, ట్రేలు వినియోగం తదితర వివరాలతో తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. అంతేగాకుండా ఈ నిబంధనలను పాటించాలని గురువారం మార్టూరులోని పలువురు నర్సరీ యజమానులకు హనుమంత నాయక్ నోటీసులను జారీ చేశారు.

నేటి నుంచి టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ

అద్దంకిటౌన్, మే 23 : పదివ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. టెన్త్ సప్లిమెంటరీ ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు జరుగుతాయని ఎంఈవో-2 బీ సుధాకరరావు తెలిపారు. కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్నాయని, మొత్తం 85 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు వివరించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని అధికారి రాజేశ్వరమ్మ తెలిపారు. అద్దంకిలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, విశ్వభారతి జూనియర్ కళాశాలలోని కేంద్రాలలో జరుగుతాయని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి 43 మంది రాయనున్నారని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ద్వితీయ సంవత్సరానికి 45 మంది విద్యార్థులు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు.

మార్టూరులో..

మార్టూరు : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. మార్టూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు పరీక్షా కేంద్రాన్ని కేటాయించారు. మార్టూరులోని శ్రీహర్షిణి, రాయల్ జూనియర్ కాలేజీ, వలపర్లలోని ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు, బల్లికురవ, యద్దనపూడి, మార్టూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఈ కేంద్రంలో పరీక్షలు రాయనున్నారు. వారితో పాటు బెటర్ మెంట్ మార్కులు కోసం రాసే విద్యార్థులు కూడా ఇక్కడే పరీక్షలు రాయనున్నారు. అందుకు సంబంధించి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు 13 గదులను కేటాయించామని, వాటిలో వసతులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డీవీ శ్రీనివాసరావు తెలిపారు.

ఆటో ఢీకొట్టడంపై ఫిర్యాదు

మార్టూరు, మే 23 : మండలంలో వలపర్ల కోనంకి గ్రామాల మధ్య రహదారిలో ద్విచక్రవాహనంపై ఇద్దరు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టిన్లు గురువారం పోలీస్ స్టేషన్‌లో బొనిగల చరణ్ తేజ అనే యువకుడు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమాదంలో గాయపడిన చరణ్‌తేజ వారం రోజులుగా చిలకలూరిపేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఫిర్యాదు మేరకు గత శుక్రవారం రాత్రి వలపర్ల గ్రామానికి చెందిన చరణ్ తేజ స్నేహితుడు దిబ్బయ్యతో కలిసి ద్విచక్రవాహనంపై కోనంకి గ్రామానికి వస్తున్నారు. అదే సమయంలో బల్లికురవ మండలం వల్లాపల్లి గ్రామానికి చెందిన ఆటో వాలా ఎదురుగా వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో ద్విచక్ర వాహనం రోడ్డుపై పడి పోగా చరణ్‌తేజ కాలికి చేతికి గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మహిళపై దాడి చేశారని ఫిర్యాదు

మార్టూరు, మే 23 : మార్టూరు గ్రామ పంచాయతీలోని సుగాలి కాలనీలో శ్రీను నాయక్‌తో పాటు 6గురు వ్యక్తులు బుధవారం రాత్రి తనపై దాడి చేశారని కేశావతు లక్ష్మీబాయి గురువారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదులో తన ఇంటి నిర్మాణానికి ఇసుక తోలించుకున్న విషయంపై శ్రీను నాయక్‌తో వివాదం జరగగా ఈ విషయమై సోదరునితో కలిసి శ్రీనునాయక్‌తో మాట్లాడుతుండగా శ్రీనునాయక్‌తో పాటు అదేకాలనీకి చెందిన మరో 6 గురు వ్యక్తులు తనపై దాడి చేశారని పేర్కొనటం జరిగింది. ఈ విషయమై పోలీసులు వి చారణ చేస్తున్నారు.

శాంతిభద్రతలకు సహకరించండి



మాట్లాడుతున్న ఎస్ఐ తిరుపతిరావు

పంగులూరు, మే 23 : మండల ప్ర జలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్ఐ కేకే తిరుపతిరావు కోరారు. రేణంగివరం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తిరుపతిరావు గురువారం విలే కరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అ మలులో ఉన్నందున నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలకు మాత్రమే పెట్రోలు విక్రయించాలని బాటిల్స్‌లో కానీ, క్యాన్‌లలోగానీ పెట్రోలు విక్రయాలు చేయరాదని బంక్ నిర్వాహకులకు సూచించారు. క్రాకర్స్ విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో అనుమతి లే కుండా మట్టి తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించా రు. గ్రామాలలో ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదని రాజకీయ పార్టీలకు ఎస్ఐ సూ చించారు.

అత్తపై కోడలు, మనవడు దాడి

అద్దంకిటౌన్, మే 23 : అత్తపై కోడలు, మనవడు దాడి చేసి గాయపరిచిన సంఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రత్నకుమారి తెలిపారు. మండలంలోని నాగులపాడు గ్రామానికి చెందిన మంగమూరి లక్ష్మిపై కోడలు సుశీల, మనుమడు నవదీప్ బుధవారం దాడి చేసి గాయపరిచారని లక్ష్మి ఇచ్చిన ఫిర్యారు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రత్నకుమారి తెలిపారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

పంగులూరు, మే 23 : పంగులూరుకు చెందిన రమేష్(22) అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో బీసీ కాలనీలో విషాదం నెలకుంది. గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు హైదరాబాద్‌లో యాక్సిస్ బ్యాంక్‌లో పనిచేస్తున్నాడు. బుధవారం కూకట్‌పల్లి నుంచి మెట్రోలో విధులకు వెళ్తూ ట్రైన్ దిగే సమయంలో ప్రమాదానికి గురై మృతి చెందినట్లు సమాచారం. రమేష్ మృతదేహాన్ని గురువారం పంగులూరుకు తీసుకొచ్చారు.

యువకునికి గాయాలు

పంగులూరులో దాసరి రాంబాబు అనే యువకుడు గ్రామంలో పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్సీ కాలనీకి చెందిన చెందిన దాసరి రాంబాబు గురువారం గ్రామంలో ఓ ఇంటికి పెయింటింగ్ వేస్తూ ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. గాయపడిన రాంబాబును కుటుంబ సభ్యులు ఒంగోలుకు తరలించారు.


మాట్లాడుతున్న డీఐవో వెంకటేశ్వర్లు

వైద్య వివరాలను వందశాతం నమోదు చేయాలి

అద్దంకిటౌన్, మే 23 : పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న అన్ని వైద్య వివరాలను సంబంధిత పోర్టల్‌లో వంద శాతం నమోదు చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ (డీఐవో) టీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. గురువారం స్థానిక గీతా మందిర్‌లో అద్దంకి మోదేపల్లి పీహెచ్‌సీ, అద్దంకి అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని హెల్త్ సిబ్బందికి హెల్త్ మేనేజిమెంట్ హెల్త్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్) పోర్టల్‌లో వివరాల నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఐవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి వివరాలు పంపించడంలో ఈ హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. దీనిలో చేసిన మార్పులను గుర్తించి తెలుసుకుని వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. దీని ద్వారా ఆ యా ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న అన్ని ఆరోగ్య సేవలను వారికి శిక్షణ ఇచ్చిన పోర్టల్‌లో విధిగా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణాంకాధికారి (డీఎస్‌వో) పి.వేణు మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్ పోర్టలలో పలు మార్పులు చేయడం జరిగిందని వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాటిలో గర్భిణిల నమోదు, కాన్పుల వివరాలు, రక్తహీనత వివరాలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ , ప్రభుత్వ పాఠశాల ఆ రోగ్య కార్యక్రమాలు, సేవల వంటివి హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వోలు ఎన్. మల్లికార్జునరావు, డీ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ హరికృష్ణ, ఎంపీహెచ్‌వో నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహుని ఊరేగింపు


ఊరేగుతున్న లక్ష్మీనరసింహస్వామి

అద్దంకిటౌన్, మే 23 : అద్దంకిలోని శ్రీ మాధవస్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి స్వామివారి ఉత్సవ మూర్తులును అద్దంకి పట్టణంలోని పుర వీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివారి హరతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.

ట్రాక్టర్‌ని ఢీకొన్న లారీ

ఒకరు మృతి, మరొకరికి గాయాలు

అద్దంకిటౌన్, మే 23 : మొక్కజొన్న విత్తనాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక వైపున వస్తున్న గుర్తు తెలియని లారీ ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిలోని శ్రీనివాసనగర్ సమీపంలో గురువారం రాత్రి జరిగింది. బల్లికురవ మండలం ఎస్ఎల్ గుడిపాడుకు చెందిన రావులపల్లి రవి, కల్లూరి జగదీష్ ట్రాక్టర్‌లో మొక్కజొన్న విత్తనాలతో అద్దంకి మండలం ఉప్పలపాడు గ్రామానికి వెళ్తున్నారు. శ్రీనివాసనగర్ వద్దకు వచ్చే సరికి వెనుక వస్తున్న లారీ ట్రాక్టర్‌ను ఢీకొంది. ట్రాక్టర్ నడుపుతున్న రవికి గాయాలు కాగా పక్కన కూర్చున కల్లూరి జగదీష్(25) రోడ్డుపై పడగా అతని తలపై నుంచి లారీ వెళ్లినట్లు తెలుస్తుంది. దీంతో జగదీష్ మృతి చెందాడు. గాయపడిన రవిని 108లో నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వైభవంగా ఆంజనేయస్వామి తిరునాళ్ల

వేలాదిగా తరలివచ్చిన భక్తులు


కల్యాణాన్ని నిర్వహిస్తున్న దంపతులు, హాజరైన భక్తజనం

పావులూరు(ఇంకొల్లు), మే 23 : మండలంలోని శ్రీ పొలిమేర వీరాంజనేయస్వామి 70వ వార్షిక జయంతి మహోత్సవాలు మూడు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. చివరి రోజు గురువారం శ్రీ సువర్చలా సహిత శ్రీ వీరాంజనేయ స్వామి వారి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. దంపతులు పీటలమీద కూర్చొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని చూసేందుకు మండుటెండను లెక్క చేయకుండా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మజ్జిగ, తాగునీరు, అన్నదానం ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు చుట్టుపక్కల మండలాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారి సన్నిధిలో విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్‌కు సమస్యలు తలెత్తకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరావు తెలిపారు.


మాట్లాడుతున్న కొండయ్య

ప్రణాళికాబద్ధంగా పనిచేద్దాం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

చీరాల, మే 23 : విజయావకాశాలు పుష్కలంగా మనకే ఉన్నాయి. ఫలితాల అనంతరం ప్రణాళికాబద్ధంగా పనిచేద్దాం. సమిష్టి కార్యాచరణతో సత్ఫలితాలు సాధిద్దామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. టీడీపీ కార్యాలయంలో గురువారం ముఖ్యనాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కొండయ్య మాట్లాడారు. ఫలితాల అనంతరం పట్టణంలోని, గ్రామాల్లోను అన్ని వార్డుల్లో పర్యటిస్తామన్నారు. ఆ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ, అమలుకు సంబంధించి నిర్దిష్ట అడుగులు వేద్దామన్నారు. గెలుపు మనదేనని నాయకులు కొండయ్యను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు జీ చంద్రమౌళి, గవిని నారాయణ, జంగిలి రామారావు, గుర్రం వెంకటేశ్వర్లు, లక్ష్మి, నరశింహారావు, వెంగళ భరత్, సజ్జా వెంకట సుబ్బారావు, అవ్వారు సాంబయ్య, తేలప్రోలు నాగేశ్వరరావు, నిమ్మల పిచ్చయ్య, కౌతవరపు జనార్ధనరావు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివార్ల కల్యాణ మహోత్సవం


కల్యాణ తంతు నిర్వహిస్తున్న వేదపండితులు

చెరుకూరు(పర్చూరు), మే 23: పర్చూరు మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలోని శ్రీ త్రివిక్రమ అగస్త్యేశ్వరస్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన స్వామివార్ల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణతో, పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ కల్యాణ తంతు కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.నాగయ్య ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


విశేష అలంకరణలో స్వామిఅమ్మవార్లు

కనులపండువగా లలితాపరమేశ్వరి కల్యాణోత్సవం

చినగంజాం, మే 23 : చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల గ్రామంలో వేంచేసిన లలితాపరమేశ్వరి సమేత రామకోటేశ్వర స్వామి దేవస్థానంలో లలితాపరమేశ్వరి అమ్మవారి 30వ వార్షిక కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు హనుమంతరావు స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలను ప్రత్యేకంగా గావించారు. లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి, వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రాలను ధరించి, వివిధ రకాల పూలమాలలతో విశేష అలంకరణ చేశారు. వేద మంత్రోచ్చరణతో దంపతులతో శాస్త్రోక్తంగా అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని తిలకించి తరించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రికి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో విశేష అలంకరణతో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి మేళతాళాలు, మహిళల కోలాట ప్రదర్శనలతో సోపిరాల గ్రామంలోని పురవీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏకాంత సేవతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

పంగులూరు, మే 23 : పంగులూరులో శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవస్థాన 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు స్వామి వారి ఏకాంత సేవతో గురువారం ముగిసాయి. బలిహరణ, వసంతసేవ, త్రిశూలస్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గరటయ్య ప్రారంభించారు. సాయంత్రం ధ్వజారోహణ, మౌనబలి, ఏకాంతసేవ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ శైవాగమ పండితులు పేటేటి ఉదయ భాస్కర శర్మ నేతృత్వంలో సాగిన కార్యక్రమాల్లో అర్చక స్వాములు చందలూరి సునీల్ కుమార్ శర్మ, కారంచేటి సాంబశివరావు, పలువురు గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.